
# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 02, ఏప్రిల్ 2025 16 పేజీలు




## ఖాళీ అయిన రేషన్ డీలర్లను తక్షణమే భర్తీ చేయాలి

అధికారులకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశం

16వ పేజీలో..



## పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయే పథకం

# సన్న బియ్యం పంపిణీ

రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి

- మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కోసం కల్పించిన ఘనత మా ప్రభుత్వానిదే
- ఆరు గ్యారంటీలు ద్వారా ప్రతి ఒక్క అర్హులకు సంక్షేమ పథకాలు
- మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ ఉద్దేశ్యం
- నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం

సన్న బియ్యం పథకం పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలచిపోవాలనే సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది రోజున ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్న బియ్యం పథకం పంపిణీలో భాగంగా మంగళవారం యాదగిరిగుట్ట మండలంలోని లక్ష్మి నరసింహ ఫంక్షన్ హాల్లో ఫంక్షన్ హాల్‌లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పేద, ధనిక అనే తేడా లేకుండా ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, తమ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులకు పేర్లు చేర్పించడం జరిగిందన్నారు. కొత్త రేషన్ కార్డు ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వాన్ని దేనిని అన్నారు. రూ.210 కోట్ల తో గంధమల్ల తో పాటు బస్వా పురం పూర్తి చేసుకోవడం జరుగుతుందన్నారు. 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనున్నామని చెప్పారు.

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

2లో..



## ఆగని రీ సైక్లింగ్..

# దందా..!

- గుండాల లో అడ్డంగా దొరికిపోయిన పిడిఎస్ బియ్యం
- చాకచక్యంగా దాడులు చేసిన ఎస్ఓటి, స్థానిక పోలీసులు
- బియ్యాన్ని ,వాహనాలు,కాంటాలు స్వాధీనం
- కేసు నమోదు
- అధికార యంత్రంగానే కుదిపేసిన అక్రమ బియ్యం నిల్వలు
- బియ్యం అక్రమ రవాణా పై ముందే హెచ్చరించిన వార్తా కథనాలు

వివరాలు 2లో..

భువనగిరి, ప్రభాతవార్త : రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిలువ చేసి బ్లాక్ దందా చేస్తున్న వ్యవహారంపై ఎస్ఓటి ,స్థానిక పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి పకడ్బందీగా దాడులు చేశారు . వివరాల్లోకి వెళితే యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం మాసానిపల్లి గ్రామంలో ఎండి .కాసిం అనే వ్యక్తి తన ఇంట్లో రేషన్ బియ్యాన్ని ఆక్రమంగా నిలువ చేశారని సమాచారం అందుకున్న ఎస్ఓటి ,స్థానిక పోలీసులు ఎస్సై జి. సైదులు సారధ్యంలో మంగళవారం దాడులు చేసి 164 బస్తాల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు . బియ్యం అక్రమ రవాణా కు ఉపయోగిస్తున్న రెండు ఓమిని వాహనాలను,మూడు తుకాల కాంటాలను, రెండు లిఫ్టింగ్ మిషన్లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిలువ చేసిన బియ్యాన్ని తూకం వేయగా 80 క్వింటాల 20 కిలోల బరువు ఉన్నట్లు వారు తెలిపారు.



## మద్యం దుకాణాల్లో..

# మాయాజాలం

## విచ్చలవిడిగా నకిలీ మద్యం అమ్మకాలు


- మూడు పువ్వులు ఆరు కాయలుగా యజమానుల దందా
- ఎమ్మెల్యే హెచ్చరికలు బేఖాతరు
- బెల్టుషాపుల్లో రూ.20నుంచి రూ.40ల ఎమ్మార్పి రేట్లపై అదనం
- ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే అనుచరుల అండదండలతో బెల్టుషాపుల నిర్వహణ
- నిర్లక్ష్య ధోరణిలో ఎక్సైజ్ ,పోలీస్ అధికారులు

2లో..

## పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయే పథకం సన్నబియ్యం పంపిణీ

(మొదటి పేజీ తరువాయి..)

మహిళల కోసం ఐదు లక్షలతో ఇల్లు కట్టించడం జరుగుతుందన్నారు. ఉచిత బస్సు, రైతు బీమా, రైతు భరోసా, గ్యాస్ సిలిండర్ లను తమ ప్రభుత్వం ఇవ్వడం జరిగిందన్నారు. మహిళ లకు ఉచిత బస్సు సౌకర్యం కోసం కల్పించిన ఘనత మా ప్రభుత్వానిదని అన్నారు. రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం అనే మరో అద్భుత పథకం తీసుకువచ్చిందని , ఈ పథకం కింద స్వయం ఉపాధి పొందేందుకు ఏప్రిల్ 14 వరకు ప్రభుత్వం గడువు పొడిగించిందని ఒక్కొక్కరికి నాలుగు లక్షల రూపాయల వరకు స్వయం ఉపాధి పొందేందుకు అవకాశం ఉందని, అందువలన నిరుద్యోగ యువతా దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థుల కోసం స్కిల్ యూనివర్సిటీ కూడా కట్టిస్తున్నామన్నారు. తమ ప్రభుత్వం 50 వేల ఉద్యోగాలను ఇప్పటివరకు భర్తీ చేసిందని అన్నారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ రైతుల పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి ప్రభుత్వం 2వేల 858 కోట్లు ఖర్చు చేసి ప్రతి ఒక్క పేద కుటుంబానికి ప్రతి మనిషికి ఆరు కిలోల చొప్పున ప్రతి ఒకరికి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, మహిళల ను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ ఉద్దేశమని, ప్రభుత్వం ఏ సంక్షేమ పథకం ప్రారంభించిన ముఖ్యంగా ముందుగా మహిళలకు ప్రాధాన్యం ఇస్తుందని, అందులో భాగంగా మొదటిగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు, ప్రతి ఒక్క కుటుంబానికి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలు ద్వారా ప్రతి ఒక్క అర్హులకు సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని, ప్రతి ఒక్క కుటుంబానికి 500 కే గ్యాస్ ఇవ్వడం జరుగుతుందని, ప్రతి ఒక్క అర్హులైన పేద కుటుంబానికి ఇంటికి 200 యూనిట్లు విద్యుత్ ఉచితంగా సరఫరా చేయడం జరుగుతుందని, ప్రతి ఒక్క సంక్షేమ కార్యక్రమంలో మహిళలను చైతన్యం పర్చుతూ ముందంజలో ఉండేలా ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. ప్రభుత్వం వచ్చాక ఎన్నో బ్రిడ్జిలు నిర్మించి ఆలేరు నియోజకవర్గంలో 120 చెరువులు నింపి పంటలు సమృద్ధిగా




పండించుకుంటున్నామని అన్నారు. నీళ్ల ,నిధులు, నియామకాలు అనేదే ప్రభుత్వ లక్ష్యమని దానికి అనుగుణంగా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం లో బాగంగా చేపడుతున్న పేదలకు సన్న బియ్యం పంపిణీ గొప్ప కార్యక్రమమని, పేద ప్రజలు దొడ్డు బియ్యం తినలేక పోతున్నారని , పేద ప్రజల కడుపు నింపడమే ప్రభుత్వ లక్ష్యమని దానికి అనుగుణంగా దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని, అదేవిధంగా ప్రతి ఒక్క పేద కుటుంబానికి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి ఆర్థికంగా ముందుకు ఎదగాలన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ముందుగా ఈరోజు సన్న బియ్యం అందుకోబోతున్న ప్రతి ఒక్క పేద కుటుంబానికి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఇళ్ల అంటే మహిళా, మహిళ అనేది ఇంటికి ఒక బాధ్యత, ఇంట్లో ప్రతి బాధ్యతలను అన్ని మహిళలకే తెలుసు కాబట్టి గతంలో పరిస్థితి ఇప్పుడు పరిస్థిది ఆలోచించి దొడ్డు బియ్యం తినలేక పేద ప్రజల ఇబ్బందులను గమనించి జిల్లాలో 515 రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం సన్న బియ్యం అందించి పేదలు కడుపు నిండా అన్నం తినే కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని, ఎంత ఖర్చు అయినా పేద ప్రజలకు కావలసింది అన్నం, బట్టలు, ఇండ్లు కావున వారి కడుపు నింపడమే ప్రభుత్వం ఒక లక్ష్యమని , ఇండ్లు లేని ప్రతి పేదలకు ఇందిరమ్మ ఇండ్ల ద్వారా పేదలకు అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ పేదలందరూ సంతోషంగా కడుపు నిండా తినాలనే సంకల్పం ప్రభుత్వ ఆశయం అని అందుకోసం మన జిల్లాలో 515 రేషన్ షాపుల



ద్వారా 2 లక్షల 16 వేల 904 రేషన్ కార్డుల ద్వారా 6లక్షల 76 వేల 188 మంది లబ్ధిదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ అందించడం జరుగుతున్నది, దొడ్డు బియ్యం తినలేక ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారని, ప్రభుత్వం పేద వారి కోసం ఆలోచించి ఈ మంచి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. రైతులు పండించిన పంటకు ప్రభుత్వం మద్దతు ధర ఇచ్చి 500 రూపాయలు బోనస్ ఇచ్చి అనేక రైతాంగాన్ని నుంచి కొనుగోలు చేసి ప్రజలకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క లభిధరులకు ఈ సన్న బియ్యం అందజేయడం జరిగిందన్నారు. జిల్లాలో ధాన్యాన్ని కొనుగోలు చేయదని మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేసి వారికి ఆర్థికంగా ఎదిగేలా ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. అనంతరం ఆలేరు నియోజకవర్గం లో స్వయం సహాయక సంఘాలు 4028 ఉన్నాయని బ్యాంక్ లింకేజి 249.92 కోట్ల రూపాయల చెక్ ను మహిళా సంఘాల సభ్యులకు మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనముంతల విమల వెంకటేశ్వర్లు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి , డి సి ఎస్ ఓ వనజాత, డిఎం సివిల్ సప్లై హరికృష్ణ, సంబంధిత తహసిల్దార్లు ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆగని రీసైక్లింగ్ దందా

(మొదటి పేజీ తరువాయి..)

స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. ప్రభుత్వం ఒకవైపు రేషన్ బియ్యం అక్రమ దందాపై కొరడా జలుపిస్తూనే మరోవైపు సామంతులు తినే రేషన్ బియ్యం సామాన్యులు తినాలనే మహోన్నత లక్ష్యంతో పంపిణీ చేసే సన్న బియ్యం పథకాన్ని సాక్షాత్తు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా పరిధిలోని యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన రోజే ఇదే జిల్లా పరిధిలోని గుండాల మండలంలో మాసాన్ పల్లి గ్రామంలో సుమారు గా 80 క్వింటాల విలువచేసే రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వచేసిన సంఘటన ఎస్ఓటి, స్థానిక పోలీసుల ఉమ్మడి దాడిలో బయటపడడంతో జిల్లా అధికార యంత్రాంగం ఉలికి పడ్డట్లు అయింది. ఇదిలా



ఉండగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గత కొంతకాలంగా పిడిఎఫ్ బియ్యాన్ని రీసైకిలింగ్ చేస్తూ ఆనతి కాలంలోనే లక్షాధికారులుగా ఎదుగుతున్న వైనం పై ఇటీవల ప్రభాతవార్త వరుస కథనాలతో అనేక అక్రమాలను వెలుగులోకి తెస్తూ అధికారులను ముందే హెచ్చరించిన విషయం పాఠకులకు విధితమే .రేషన్ బియ్యం అక్రమదందాకు చెక్పెట్టేందుకే సన్నబియ్యాన్ని పంపిణీ పథకానికి శ్రీకారం పుట్టడం జరిగిందని సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి కుండబద్దలు కొట్టి తేల్చి చెప్పారు .మిల్లర్లు, రేషన్ డీలర్లు, అక్రమ వ్యాపారులకు కళ్లెం వెయ్యడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమని సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ లో సన్నబియ్యం పంపిణీ సందర్భంగా సీఎం ఘాటు వ్యాఖ్యలు చేస్తూ ఉమ్మడి జిల్లాలో రేషన్ బియ్యం. బ్లాక్ మార్కెట్ దందాను నియంత్రించలేని స్థితికి వెళ్లిందని పేర్కొనడం ఉమ్మడి జిల్లాలో కేంద్రీకృతమైన మాఫియా తీరుకు అద్దం పట్టినట్లు అయింది. సివిల్ స ప్లయిశాఖ అధికారులకు ఈ దందాపై అవగాహన ఉన్నట్టికీ నామమాత్ర పు తనిఖీలు, కేసులతో సరిపుచ్చుతున్నారే తప్ప పూర్తిస్థాయి లో నియంత్రించలేని దుస్థితి కొనసాగుతోందన్న ఆరోపణలు యాదాద్రి జిల్లాలో బలంగా వినిపిస్తున్నాయి. ఈ దాడుల్లో ఎస్ఓటి సీఐ ప్రవీణ్ బాబు సారధ్యంలో సిబ్బంది సురేష్, సురేందర్ రెడ్డి, మహేష్, అశోక్ ల తో పాటు స్థానిక పోలీసులు పాల్గొన్నారు.



## మద్యం దుకాణాల్లో.. మాయాజాలం

మర్రిగూడ, 1ఏప్రిల్, ప్రభాతవార్త:

ఎక్సైజ్ పోలీస్ అధికారులను సైతం ఆదమరిచేవిదంగా నకిలీ మద్యం అమ్మకం మర్రిగూడ వైన్స్ యజమానులు ఆరితేరినట్లు మండలంలో మండలంలోని మందుబాబులు ఆంధోళన చెందుతున్నారు. మర్రిగూడ మండలంలో 18 గ్రామ పంచాయతీలలో భాగంగా గిరిజన తండాలు, కుగ్రామాలు ఉన్నప్పటికీ గత నాలుగైదు సంవత్సరాలుగా మూడు వైన్స్ లు సిండికేట్ వ్యాపారం చేయడంతో యజమానులు ఎక్సైజ్ పోలీస్ అధికారులకు నెలనెల మామూలు అందించడమే ఇందుకు నిదర్శనమని మండలంలోని మందుబాబులు, వినియోగదారులు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఒకటి రెండు రోజుల క్రితం మర్రిగూడ చౌరస్తాలోని ఓ ప్రముఖ వ్యక్తులు ఇద్దరు తమ ఇంటికి బంధువులు వచ్చారని రాయల్ స్టాగ్ మద్యాన్ని మర్రిగూడ వైన్ షాపుల నుండి కొనుగోలు చేసి ఆరోజ సేవించిన వెంటనే తాము తీవ్ర అస్వస్థకు గురైనట్లు ప్రభాతవార్తతో తమ గోడును వెల్లడించి, విన్నవించారు. అస్వస్థతను నయం చేసుకోవడంకోసం తాము ఆసుపత్రికి పరుగులు తీయాల్సిన అవసరం ఏర్పడిందని ఆవేధన వ్యక్తం చేశారు. అయితే మూడు వైన్ షాపులు ఒకే చోట ఉండటంకంటే మండలంలో లెంకలపల్లి, శివన్నగూడ, మర్రిగూడ ప్రధాన ప్రాంతాల్లో వ్యాపారం జరిపినట్లైయితే ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా ఉంటాయని మండల ప్రజలు వాపోతున్నారు. గతంలో ఈ ప్రభాతవార్త ద్వారా మూడు వైన్షాపులు తరలించే విదంగా వార్తను ప్రచురిస్తే నాంపల్లి సర్కిల్ ఎక్సైజ్ సిఐ అధికారులు వైన్స్ షాపుల యాజామాన్యాలకు మద్దతు తెలుపుతూ భిన్నంగా ప్రస్తుత ప్రచురితమైన వార్తకు భిన్నంగా రాష్ట్ర ఉన్నతాధికారులకు లేఖ పంపించిన సంఘటనను ఇక్కడి విలేకరులకు తీవ్ర ఇబ్బందిని కలిగించింది. నకిలీ మద్యం అమ్మకంలో మర్రిగూడ ంవైన్షాపుల యజమానులు మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతున్నారు. మర్రిగూడ మండల మందుబాబుల ప్రాణాలతోచెలగాటమాడుతున్నారని, వెంటనే ఇక్కడి నుండి మూడు వైన్షాపులను తరలించేవిదంగా చర్యలు చేపట్టి, రోడ్డు ప్రమాదాలను కూడా నివారించేవిదంగా చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాధికారులను, ఎక్సైజ్శాఖ ఉన్నతాధికారులను మండల అధికారులు కోరుతున్నారు. మునుగోడు ఎమ్మెల్యే ఆదేశాలను ధిక్కరించి గ్రామాలలో ఎమ్మెల్యే అనుచరులు తమకు అనుకూలంగా ఉన్న బెల్ట్ షాపు యజమానులకు ఎలాంటి ఆపదలు కలుగకుండా పోలీసులనుండి కాపాడుతూ ప్రోత్సహిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పైగా మండల స్థాయిలో అన్ని గ్రామాలలోని ఎమ్మెల్యే సంబందిత అనుచరులు వైన్షాపుల యజమానులనుండి నెల నెలా మామూళ్ల మత్తులో మద్దతు పలుకుతూ బెల్టు షాపులను ప్రోత్సహిస్తూ ఉన్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. మర్రిగూడ పోలీసులు సైతం కాంగ్రెస్ అధికార పార్టీకి చెందిన నాయకుల కనుసన్నల్లో ఉంటూ వారు చెప్పినట్లు బెల్టు షాపులను నిర్వహిస్తూ, గ్రామాలలో నాయకుల అనుచరులకు సహకరిస్తున్నట్లు కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎక్సైజ్, పోలీస్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు మర్రిగూడ మూడు వైన్షాపులపై ,నకిలీ మద్యం అమ్మకాలపై చర్యలు తీసుకోకపోవడం ప్రభుత్వ నియమ నిబంధనలకు ,మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్రెడ్డి ఆదేశాల దిక్కరణకు కొసమెరుపు. తక్షణం మర్రిగూడ కాంపౌండ్ వాల్నుండి మూడు వైన్షాపులను లెంకలపల్లి, శివన్నగూడ, మర్రిగూడ ప్రాంతాలకు తరలించి, కాంగ్రెస్ ప్రభుత్వ నియమ నిబంధనలను కాపాడాలని మర్రిగూడ మండల ప్రజలు కోరుతున్నారు.

# పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట: ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి

*హాలియా, ప్రభాత వార్త, ఏప్రిల్ 1:*

పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, నిరుపేదల అవసరాలను గుర్తించి వారు తినేందుకు వీలుగా సన్నబియ్యం అందిస్తున్నామని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. మంగళవారం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 9వ నెంబర్ రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజలకు అవసరమైన పనులను చేస్తూ ప్రజా ప్రభుత్వంగా ప్రజల మన్ననలు పొందుతుందని సన్న బియ్యం పథకం నిరుపేదలకు అందించడం దేశంలో ఎక్కడా లేదని అది కాంగ్రెస్ ప్రభుత్వం ఘనత అని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్య



క్రమంలో మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, తహసిల్దార్ రఘు, మండల అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కాంసాని చంద్రశేఖర్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గౌని రాజా రమేష్ యాదవ్, పిల్లి ఆంజనేయులు, ఆర్ ఐ నవీన్ కుమార్, నాయకులు చింతల చంద్రారెడ్డి, గౌని సుధారాణి, కుందూరు రాజేందర్రెడ్డి, మజార్, గడ్డం రమణయ్య, నకిరేకంటి సైదులు, యడవల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# భూమి అమ్మకానికి పెట్టిన ప్రయత్నాలు విరమించాలి: సిపిఎం



*హాలియా, ప్రభాతవార్త,ఏప్రిల్ 1:*

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూమి అమ్మకానికి పెట్టిన ప్రయత్నా లను విరమించాలని విద్యార్థుల మీద పోలీసుల నిర్బంధాన్ని ఆపాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శీను డిమాండ్ చేశారు. మంగళ వారం హెచ్ సి యు భూములను వేలం వేయడానికి వ్యతిరేకిస్తూ యూని వర్సిటీ ముందు జరిగే ధర్నాకు వెళ్లకుండా హాలియాలో సిపిఎం నాయకు లను ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, విశ్వవిద్యాలయాలను, విద్యా వ్యవస్థను బలోపేతం చేయవలసిన రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కి తీసుకొని అమ్మకానికి పెట్టిందన్నారు. భూమి అమ్మకానికి పెట్టవద్దని యూనివర్సిటీలో అభివృద్ధికి వినియోగించాలన్నారు. 400 ఎకరాల భూమి అమ్మకాల ప్రయత్నాలను విరమించాలని, విద్యార్థుల మీద కేసు ఉపసంహరించి, తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# నాగార్జునసాగర్ లో దాసి సుదర్శన్ స్మారక చిత్ర కళా నిలయం ప్రారంభం

### ప్రథమ వర్ధంతి సందర్భంగా దాసి సుదర్శనకు ఘనంగా నివాళి

*నాగార్జునసాగర్: ప్రభాతవార్త ఏప్రిల్ 1*

జాతీయ అవార్డు గ్రహీత,చిత్రకారుడు, కళాకారుడు దాసి సుదర్శన్ ప్రథమ వర్ధంతి సందర్భంగా మంగళవారం నాడు నాగార్జునసాగర్ లో దాసి సుదర్శన్ స్మారక చిత్రకళ నిలయాన్ని హైదరాబాద్ ఆర్ట్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ ఎం వి రమణారెడ్డి ప్రారంభించారు. నందికొండ మున్సిపాలిటీ నాగార్జున సాగర్ హిల్ కాలనీలోని దాసి సుదర్శన్ నివాసాన్ని చిత్రకళా నిలయముగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన దాసి సుదర్శన్ సంస్కరణ సమావేశంలో ముఖ్యఅతిథిగా హైదరాబాద్ ఆర్ట్ అకాడమీ అధ్యక్షులు డాక్టర్ ఎం వి.రమణారెడ్డి మాట్లాడుతూ మంచి వ్యక్తిత్వం ఉన్నవారు సమాజానికి స్ఫూర్తినిచ్చే దీపం లాంటి వారిని, వారిలో దాసి సుదర్శన్ ఒకరని కొనియాడారు. దాసి సుదర్శన్ ఎంతోమంది అభిమానాన్ని చూరగొన్నాడని అన్నారు. దాసీ సుదర్శన్ స్మారక చిత్రకళ నిలయంలో ప్రతి ఏటా ఒకరోజు సాహిత్యపరమైన కార్యక్రమాన్ని హైదరాబాద్ ఆర్ట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు. దాసీ సుదర్శన్ నిలయాన్ని కల్చరల్ సెంటర్ గా ఏర్పాటు చేసి పలు సాంస్కృతిక కార్యక్రమాలు. నిర్వహించాలన్నారు. దీనికోసం విశ్రాంత జిల్లా అధికారి రామ్మోహన రాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కమిటీ దాసి సుదర్శన్ స్మారక




చిత్రకళ నిలయంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. అనంతరం పలువురు దాసి సుదర్శన్ తో తమకు ఉన్న అనుభవాన్ని వ్యక్తపరిచారు. సాహిత్య అకాడమీ సభ్యులు ప్రముఖ సాహిత్య వేత్త ప్రసేన మాట్లాడుతూ దాసి సుదర్శన్ వేసిన చిత్రాలలో తెలంగాణ గడిలో అణిచివేతను తెలియచేసేలా,బాంచన్ దొర బతుకుల పై ప్రతిబింబిస్తాయని విశ్లేషించారు. దాసి సుదర్శన్ ఆశయాలను, ఆకాంక్షలను ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దాసి సుదర్శన్ సతీమణి స్వతంత్ర, కుమారుడు చక్రవర్తి, ప్రముఖ కారికేచరిస్ట్ శంకర్, కూరెళ్ళ శ్రీనివాస్, ప్రముఖ చిత్రకారులు నరసింహ, విజయ్, ఆనంద్, మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు,సాహితీవేత్తలు రఘు,సరికొండ నరసింహరాజు, రామ్మోహన రాజు,పున్న కృష్ణమూర్తి, వేణు సంకోజు, శిల్ప కళాకారుడు శ్యాంసుందర్రావు, హరి,మున్నా, సమతా ప్రసాద్,కిరణమై, కే శ్రీనివాస్, కర్తయ్య, కె. వి లక్ష్మణరెడ్డి పాల్గొన్నారు.

# ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*నిడమనూరు ప్రభాతవార్త ఏప్రిల్ 1*

నిడమనూరు మండలం నారమ్మ గూడెం గ్రామంలో మంగళవారం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి ప్రారంభించారు. రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకో వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నారమ్మ గూడ మాజీ సర్పంచ్ కొండా కృష్ణ వేణి, మార్కెట్ డైరెక్టర్ గోవిందరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ఏపీఎం లక్ష్మీ నారాయణ, బైరెడ్డి వెంకటరెడ్డి మట్టా రెడ్డి సంఘ బంధం మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# వేసవికాలంలో మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయం

### ... జిల్లా మిల్లర్స్ గౌరవ అధ్యక్షులు చిట్టి ప్రోలు యాదగిరి.

**నిడమనూరు ప్రభాత వార్త ఏప్రిల్ I**



నిడమనూరు మండలం బంకాపురం గ్రామంలో అమ్మ నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యం లో వేసవికాలంలో ప్రజల దాహం తీర్చేందుకు మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు చిట్టిప్రోలు యాదగిరి అన్నారు. మంగళవారం బంకాపురం గ్రామంలో అమ్మ నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మజ్జిగ పంపిణీ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండాకాలంలో ప్రజలు మజ్జిగ ద్వారా ఉపశమనం ఉంది అవకాశం ఉందని ఇది ఉపాధి హామీ కూలీలకు ఎండలో బయట పనిచే సి వచ్చే వారికి చాలా ఉపయోగమని ఈ సంవత్సరం 60 రోజులు నిర్వహిస్తానని తొలిప్రేమ సంతోష దాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ పేలపూడి బాలకృష్ణ చిన్న వెంకటేశ్వర్లు రాయపాటి పేరయ్య పాంపాటి యాదగిరి, గుండా లింగయ్య వీరమల్ల శ్రీనివాస్ గంగరాజు కోటేశ్వరరావు వెంకట్ రెడ్డి సత్యనారాయణ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# ప్రమాదవశాత్తు ఆటో కాలువలో బోల్తా

### సురక్షితమైన ప్రయాణికులు

**మునగాల ఏప్రిల్ I ప్రభాతవార్త**



ప్రమాదవశాత్తు ఆటో కాలువల బోల్తా పడి కాదు ప్రయాణికులు సురక్షితమైన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లో కెళ్తే మోతే మండలం తుమ్మలపల్లి కి చెందిన బొంత .వీరన్న ఆటో అదుపుతప్పి బోల్తా కొట్టినట్లు పోలీసులు తెలిపారు. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరు మహిళలకు ముగ్గురు చిన్నారులకు స్వల్ప గాయాలపై ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డారు. స్థానికుల సాయంతో 108 లో కోదాడ వైద్యశాలకు తరలించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### వ్యవసాయ అధికారి సన్నీ రాజ్



**ఏప్రిల్ :I ప్రభాత వార్త: తిప్పర్తి** రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వి నియోగం చేసుకోవాలని తిప్పర్తి మండల వ్యవసాయ అధికారి సన్నీ రాజు అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని వ్యవ సాయ సభ మార్కెట్ యార్డులో పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వ హించిన దాన్యం కొనుగోలు కేంద్రంలో తేమ శాతాన్ని పరిశీ లించారు ఈ సందర్భంగా ఆయన మాటా్లడుతూ ఇప్పటివరకు 2500 క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు ఈరోజు నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలు వేగవంతంగా జరుగు తున్నాయని తెలిపారు రైతులకు పలు సూచనలు చేస్తూ వడ్లల్లో తాలు ఉన్న రైతులు ప్యాడి క్లీనర్ సాయంతో తూర్పారబట్టాలన్నారు వ్యవసాయ అధికారి క్వాలిటీ ఉన్న వడ్లను సర్టిఫై చేసిన తర్వాతనే కాంటాలు జరుగుతాయని తెలిపారు. ప్రతి రైతు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం మద్దతు ధర పొందాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏఈఓ సంతోషి. పిఎసిఎస్ సిబ్బంది. బిక్షమయ్య. అవినాష్ రెడ్డి. శేఖర్ రైతులు తదితరులు పాల్గొన్నారు

# క్రీడలు ఆత్మస్థైరానికి దోహదపడతాయి

### ...కట్ట లింగస్వామి

గట్టుప్పల్,1ఏప్రిల్,ప్రభాతవార్త: యువతీ యువకుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపడానికి క్రీడలు దోహద పడతాయని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి అన్నారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉగాది ,రంజాన్ సందర్భంగా వెల్మకన్నె గ్రామం లో మంగళవారం వాలీ బాల్ టోర్నమెంటును మండల అధ్యక్షులు టేకుమట్ల కృష్ణ సహకారంతో నిర్వహించి ,అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడానికి డివైఎఫ్ఐ ప్రయత్నిస్తుందని,ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరంలో కూడా నిర్వహిస్తూ వారిలో స్నేహ భావం,ఉత్తేజం పెంచేలా కృషి చేస్తున్నామన్నారు. యువత మంచి మార్గంలో పయనించి అందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు టేకుమట్ల కృష్ణ,మండల ఉపాధ్యక్షులు పరసగోని నితిన్,సహాయ కార్యదర్శి రావుల వెంకట్,సిఐటియు మునుగోడు మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు, క్రీడాకారులు మహేష్, పవన్ కళ్యాణ్, రామకృష్ణ, శివ,మహేందర్,తదితరులు పాల్గొన్నారు.



## సామాన్య ప్రజల ఆర్థిక భారం తగ్గేందుకే ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ

*అనంతగిరి ఏప్రిల్ 02 (ప్రభాత వార్త):*

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని మండల వ్యాప్తంగా అన్ని రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీని అధికారులు ప్రారంభించారు. దీనిలో భాగంగా మండలంలోని అమీనాబాద్ గ్రామంలో ఆర్డీవో సూర్యనారాయణ ప్రారంభించి లబ్ధిదారులకు స్వయంగా సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన్న మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశ్యం, సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే అన్నారు. ఈ పథకం ద్వారా అర్హత గల కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా, పోషకాహారాన్ని సమృద్ధిగా



అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందని తెలిపారు. అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని సజావుగా అమలు చేస్తామని తెలిపారు. బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షుడు మునుకు శ్రీనివాస్ రెడ్డి పదేళ్లలో బీఆర్ఎస్ ఒక్క రేషన్కార్డు కూడా ఇవ్వలేదని, తమ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందించడంతోపాటు పేదలకు సన్న బియ్యాన్ని ఇస్తున్నామన్నారు. త్వరలో ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసేందుకు ప్రభుత్వం త్వరలో చూపుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండపల్లి వాసు, బుర్ర పుల్లారెడ్డి, గునుకుల గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ చుందూరు వెంకటేశ్వరరావు, ఈదుల కృష్ణయ్య, అమీనాబాద్ మాజీ సర్పంచ్ డా. ముత్తినేని కోటేశ్వరరావు, బాబు నాయక్, సాదె కోటేశ్వరరావు, బోదపూడి సత్యనారాయణ, రానినేని అప్పారావు, కీతా లక్ష్మి నారాయణ, బోదపూడి లక్ష్మినారాయణ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ వెంకటనాగయ్య, డీలర్ల సంఘం అధ్యక్షుడు అంతయ్య, స్థానిక డీలర్ కోటయ్య, రెవెన్యూ సిబ్బంది నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభం

*నడిగూడెం, ఏప్రిల్ 1, (ప్రభాతవార్త):*

తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ చేసి ఇచ్చిన మాట నెరవేర్చిందని, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. మంత్రి ఉత్తమ్, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు నడిగూడెం మండల పార్టీ అధ్యక్షుడు భూత్మూరి వెంకటరెడ్డి తో కలిసి మండల వ్యాప్తంగా మంగళవారం సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా బూత్మూరి వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమ ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ హయంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీతోనే



సామాజిక న్యాయం జరుగుతుందని తెలిపారు. ప్రజలందరూ ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వేణుగోపాలపురంలో సన్న బియ్యం పంపిణీ చేసిన అనంతరం సన్నబియ్యం సృష్టికర్త అయిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతూ వారి చిత్రపటాలకు క్షీ రాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ముదిరెడ్డి నళిని వెంకటరెడ్డి, నడిగూడెం, కాగిత రామచంద్రపురం పిఏసిఎస్ చైర్మన్ లు కొల్లు రామారావు, గోసుల రాజేష్, మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు, మాజీ వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్, దేవబత్తిని రమేష్, విజయవర్ధన్ రెడ్డి వల్లాపురెడ్డి సురేందర్ రెడ్డి, దున్నా శ్రీనివాస్, మొక్కా బిక్షపతి, శెట్టి సతీష్, గడ్డం మల్లేష్ యాదవ్, రేపాల పురుషోత్తం, అలుగుబెల్లి చంద్రశేఖర్ రెడ్డి, గుజ్జా అంజి, వీరారెడ్డి, నాగిరెడ్డి లింగారెడ్డి, గుర్రం నీలిమా గాంధీ, పాతకోట్ల నాగేశ్వరరావు, కొల్లు నరసింహా రావు, నూకవరపు వెంకటేశ్వర్లు, దున్నా లింగయ్య, పల్లపు శ్రీను, పాతకోట్ల రాము, నాగారపు రాము, భారి వెంకన్న, ఆయా గ్రామ శాఖల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, డీలర్లు తదితరులు

## సన్న బియ్యం పంపిణీ ప్రారంభం

*మునగాల ఏప్రిల్ 1 (ప్రభాతవార్త)*

రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు, మంగళవారం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో రేషన్ దుకాణాల నందు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా చేపట్టారు. మండల కేంద్రంలో రేషన్ దుకాణం నందు 6 కేజీల సన్న బియ్యం కార్యక్రమాన్ని స్థానిక తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దయాల్ ప్రారంభించారు, అనంతరం వారు మండల పరిధిలోని తాడువాయి, వెంకటరాంపురం గ్రామాలలో కూడా రేషన్ దుకాణాల నందు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేశారు. ఈ సందర్భంగా రేషన్ దుకాణాలను స్థానిక రేషన్ డీలర్లు మామిడి తోరణాలు పూలతో ప్రత్యేక అలంకరణతో ముస్తాబు చేసి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామారావు, మునగాల పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కే జైపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చి పాపయ్య, మండల కాంగ్రెస్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, ఉప్పుల



జానకి రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, వేనేపల్లి వీరబాబు, కాసర్ల బోస్, కొమ్ము ఈదారావ్, బిజెపి మండల అధ్యక్షుడు కృష్ణ ప్రసాద్, సిపిఎం నాయకులు మెదరమెట్ల వెంకటేశ్వరరావు, దేవరం .వెంకటరెడ్డి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, రేషన్ డీలర్లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## కార్పెంటర్ కార్మికులు ఐక్యంగా ఉండాలి

*కోదాడ, ఏప్రిల్ 1, (ప్రభాతవార్త):*

కార్పెంటర్ కార్మికులందరూ ఐక్యంగా ఉండి సంఘ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోదాడ కార్పెంటర్ల యూనియన్ సంఘం అధ్యక్షులు రేపూరి సత్యనారాయణ అన్నారు. మంగళవారం పట్టణంలోని కార్పెంటర్ల సంఘ భవన కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాజస్థాన్ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులు ధరలు తగ్గించి పనులు చేస్తుండడంతో స్థానికంగా ఉండే తాము తీవ్రంగా ఉపాధి కోల్పోతున్నామని




ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాల కార్మికులు సంఘంలో సభ్యత్వం తీసుకొని సంఘం నిర్ణయించిన ధరలకు చేస్తే తమకు ఎటువంటి అభ్యంతరం లేదన్నారు. అందరం కలిసికట్టుగా ఐకమత్యంగా ఉంటేనే ఏదైనా సాధించగలమన్నారు. కార్మికులందరూ తప్పనిసరిగా కార్మిక శాఖలో తమ పేర్లను నమోదు చేసుకొని ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ జిల్లేపల్లి శ్రీధర్ చారి, సమన్వయ కమిటీ చైర్మన్ అద్లూరి అంజయ్య చారి, కార్యదర్శి నెల్లూరి భ్రమరాచారి, కోశాధికారి నాంచార్ల ఉపేంద్ర చారి, ఉపాధ్యక్షులు షేక్ అల్లాబక్షు, జూకంటి ఉపేంద్ర చారి, సతీష్, రాము చారి, యలమంద చారి, శ్రీనివాస చారి, గంటా చారి తదితరులు పాల్గొన్నారు.

### అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

*ఆలేరు ఏప్రిల్ 1 (ప్రభాతవార్త)*

అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసుల నరేష్ అన్నారు మంగళవారం ధర్నా కార్యక్రమానికి వెళ్లకుండా ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు ఇదేనా ప్రజా పాలన అని వారు ప్రభుత్వంపై మండిపడ్డారు.

## కోదాడ వార్త



### గుండెపోటుతో పంచాయతీ అధికారి శ్రీనివాస్ మృతి

*మునగాల మార్చి 31 (ప్రభాతవార్త)*



స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు మండల పంచాయతీ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ధార శ్రీనివాస్ 52 సోమవారం అకస్మాత్తుగా గుండెపోటుకి గురై మరణించారు. సోమవారం మధ్యాహ్నం హుజూర్నగర్ మండలం కరక్కాయల గూడెం గ్రామంలో మిత్రుడి నివాసంలో జరిగిన రంజాన్ వేడుకలకు హాజరయ్యారు, ఈ సందర్భంగా ధార శ్రీనివాస్ అకస్మాత్తుగా గుండెపోటుకు గురై కింద పడిపోవడంతో పక్కన ఉన్నవారు స్పందించి శ్రీనివాస్ కు సిపిఆర్ చేయగా అప్పటికే శ్రీనివాస్ పూర్తిస్థాయిలో చలనం లేకుండా ఉండడంతో హుటాహుటిన కోదాడ ప్రైవేట్ వైద్యశాలకు తరలించగా వైద్యశాలలో, వైద్యులు అందుబాటులో లేకపోవడంతో, ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు, అక్కడ వైద్యులు శ్రీనివాస్ ను పరిశీలించి మరణించినట్లు నేడు గుండెపోటుకు గురై మరణించడం పట్ల స్థానిక ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో కార్యాలయ అధికార యంత్రాంగం సిబ్బంది, శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు. ధార శ్రీనివాస్ ప్రస్తుతం కోదాడలో స్థిరనివాసం ఏర్పరచుకొని జీవిస్తున్నారని శ్రీనివాస్ కు భార్య ఇద్దరు కూతుర్లు ఉన్నారు

### రంగయ్య గూడెం మజీద్ సాధర్ గా ఎస్ డి షరీఫ్

*అనంతగిరి ఏప్రిల్ 02 (ప్రభాత వార్త):*



మండల పరిధిలోని పాలవరం ఆవాస గ్రామమైన రంగయ్య గూడెం మక్కా మసీద్ నూతన కమిటీ ఎన్నిక మంగళవారం జరిగింది. దీనిలో భాగంగా మసీద్ నూతన సదర్ గా సయ్యద్ షరీఫ్ ను ముస్లిం పెద్దలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం మక్కా మజీద్ ముస్లిం పెద్దలు షేక్ ఖాసిం రాజి, సయ్యద్ హుస్సేన్, సయ్యద్ సిరాజ్ సమక్షంలో నూతన కమిటి ఎన్నిక జరిగిందని సదర్ గా సయ్యద్ షరీఫ్, సభ్యులుగా షేక్ లాల్ పాషా, సయ్యద్ సైదులు, షేక్ లతీఫ్, షేక్ నవీన్, సయ్యద్ కమల్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా సదర్ షరీఫ్ మాట్లాడుతూ అల్లాహ్ దయతో మసీద్ అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు, గ్రామ ముస్లిం పెద్దల అభిప్రాయాలతో కలిసి పని చేస్తానని అన్నారు.

### అగ్ని ప్రమాదంలో కిరాణ షాపు దగ్ధం

*నడిగూడెం, ఏప్రిల్ 1, (ప్రభాతవార్త):*

నడిగూడెం మండలం ,రామాపురం గ్రామంలో అగ్ని ప్రమాదంలో కిరాణా షాపు దగ్ధమైంది. గ్రామానికి చెందిన సంఘం రమేష్ కిరాణం షాపు విద్యుత్ సర్క్యూట్ కు , పూర్తిగా దగ్ధమై, నాలుగు లక్షలకు పైగా నష్టం వాటిల్లి నట్లు బాధితుడు సంగం రమేష్ తెలిపారు. రెండు ఫ్రిజ్లు, కుర్చీలు, రెండు మంచాలు, కిరాణం సరుకులు పూర్తిగా కాలిపోయి నష్టపోయినందున ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. అర్ధరాత్రి సమయంలో ఈ ప్రమాదము చోటుచేసుకుందన్నారు.

### హామీల అమలే ప్రభుత్వ లక్ష్యం

*నడిగూడెం, ఏప్రిల్ 1, (ప్రభాతవార్త):*

రాష్ట్ర ప్రభుత్వము ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి తీరుతుందని ఏ ఒక్కటి కూడా పెండింగ్ పెట్టకుండా ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. స్థానికంగా మంగళవారము ఆమె మాట్లాడుతూ సన్నబియ్యం పంపిణీకి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది అన్నారు. పండుగ వాతావరణం లో బియ్యం పంపిణీ చేసినట్లు తెలిపారు. భారమైనప్పటికీ ప్రభుత్వము సన్నబియ్యం పంపిణీ పథకాన్ని అమలు చేసిందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వము ఆమోదించింది అన్నారు. అదేవిధంగా ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని కూడా ఆమోదించిందన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ఒక్కటొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నట్లు తిరుపతమ్మ పేర్కొన్నారు. కొత్తగా రేషన్ కార్డులు కూడా ఇచ్చేందుకు ప్రభుత్వము అన్ని రకాల చర్యలు తీసుకుంటుందన్నారు. సన్న బియ్యం పంపిణీ తో ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు.

# పేదలకు ఆహార భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

### ఉచిత సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే


*బీబీనగర్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:*





భారతదేశంలో మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఉచిత సన్న బియ్యం పథకం ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ వద్ద తిన్న రేషన్ కార్డు కలిగిన పేదలకు మంగళవారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉగాది పండుగ సందర్భంగా హుజూర్ నగర్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి లో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారని తెలిపారు. తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న బిపిఎల్ కుటుంబంలోని ప్రతి సభ్యుడికి దొడ్డు బియ్యం బదులుగా 6 కిలో సన్న బియ్యం అందించనున్నట్లు తెలిపారు. దొడ్డు బియ్యం సరఫరా చేయడంతో బియ్యాన్ని కిలో పది రూపాయలకు రైస్ మిల్లర్లకు అమ్ముతున్నారని అన్నారు. రైస్ మిల్లర్లు బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి కిలో 50 కి అమ్మి ఓట్లు సంపాదిస్తున్నారని, అందుకే ప్రభుత్వం సన్న బియ్యం అందించాలనే నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ రైతులను ఎల్లప్పుడూ వరి పండించకుండా నిరుత్సాహపరిచేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సన్న వడ్లు పై క్వింటాలకు 500 బోనస్ చెల్లించి రైతులను ప్రోత్సహిస్తుందని తెలిపారు. కాకినాడ షిప్ యార్డ్ నుండి పిలిపించుకు తెలంగాణ బియ్యాన్ని భారీ నౌక ద్వారా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పంపించారని తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్లోకి తెలంగాణ బియ్యం ఎగుమతి అవడంపై సంతోషం వ్యక్తం చేశారు. అంతకుముందు శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణారెడ్డి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వనజ, పిఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఇంచార్జ్ తహసిల్దార్ భగత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పంజాల రామాంజనేయులు, గోలి పింగల్ రెడ్డి, పొట్టోల్ల శ్యామ్ గౌడ్, మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, గడ్డం బాల్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్, వెంకటేష్ గౌడ్, ఆగమయ్య గౌడ్, లక్ష్మయ్య, కాసుల ఆంజనేయులు గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు బద్దం వాసుదేవ రెడ్డి, కొలను నిఖిల్ రెడ్డి, సోమ శివ, శ్రీకాంత్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి వార్త



## పద్మశాలి సంఘం నూతన కమిటీ ఎన్నిక

*ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 01 ప్రభాతవార్త:*

మండలంలోని పద్మశాలి సంఘం నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పద్మశాలి సంఘ భవనంలో సభ్యులందరూ కలిసి ఏకగ్రీవంగా నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. మండల పద్మశాలి సంఘం నూతన అధ్యక్షుడిగా ప్రముఖ పరిశ్రమకవేత్త పద్మశాలి ముద్దుబిడ్డ తౌర్ర విష్ణు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నిక అనంతరం నూతన కమిటీ అధ్యక్షుడు మాట్లాడుతూ కమిటీ సభ్యులందరితో కలిసి పద్మశాలియ సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని సేవా కార్యక్రమాలు పెద్దల సలహా మేరకు ముందుకు తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రచ్చ గోవర్ధన్, సుల్తాన్ పురుషోత్తం, మాజీ అధ్యక్షులు యాదగిరి, మండల అధ్యక్షుడు ఎలందల మహేష్, బాలకృష్ణ, శ్రీనివాస్, దయానందం, శ్రీను, కిషన్, నల్ల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో అక్రమ అరెస్టులు

*మోత్కూరు ఏప్రిల్ 1 ప్రభాతవార్త*



ప్రజాపాలన అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత అక్రమ అరెస్టులు, నిర్బంధాలు, చేయటం ఎంతవరకు సమంజసం అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, ప్రశ్నించారు శనివారంసెంట్రల్ యూనివర్ సిటీ భూమి అమ్మకాని నిరసిస్తూ, రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా సిపిఎం పార్టీ నాయకులను అరెస్టు చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ..... విశ్వవిద్యాలయాలను విద్యా వ్యవస్థను బలోపేతం చేయవలసిన రాష్ట్ర ప్రభుత్వం, ఇందుకు విరుద్ధంగా హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్ సిటీకి సంబందించిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం అమ్మకానికి పెట్టె ప్రయత్నం విరమించుకోవాలని, ఆ భూమిని యూనివర్ సిటీ అభివృద్ధికి ఉపయోగించాలని కోరుతూ, సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ నిరసనకు పిలుపు నిచ్చారని తెలిపారు. వెళ్లకుండా ఎక్కడి వారిని అక్కడ అరెస్టు చేసి, నిర్బదించటం అన్యాయమని, ఎన్నికల ముందు ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడో గ్యారెంటిగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇంత అప్రజాస్వామికంగా అరెస్టులతో, నిర్బంధాలతో ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇప్పటికైె నా ఆ భూమి వేలం పాట ప్రయత్నాలను విరమించుకోవాలని కోరారు



*అడ్డగూడూరు, ఏప్రిల్ 01 ప్రభాతవార్త:*

## అర్హులందరికీ రేషన్ కార్డులు అందించి సన్న బియ్యం పంపిణీ చేస్తాం

అర్హులందరికీ రేషన్‌కార్డులు అందించి సన్న బియ్యం పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని రేషన్ షాప్1లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ హయాంలో ఆహార భద్రత చట్టం ఏర్పడిందన్నారు. పేదలందరికీ పోషకాహారాన్ని సమృద్ధిగా అందించేందుకు ఈ పథకం సీఎం రేవంత్ రెడ్డి రూపొందించాలని తెలిపారు. ప్రజలందరూ ప్రభుత్వానికి రుణపడి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ నిరంజన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సిరెడ్డి, ఎమ్మార్వో శేషగిరిరావు, ఆర్ఐ రాజేష్, మండల అధ్యక్షుడు జోజి, నాయకులు చిరంజీవి, విద్యాసాగర్, సత్యనారాయణ సైదులు, రేషన్ డీలర్లు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలాన్ని ఆపాలి

### సిపీఎం నాయకుల ముందస్తు అరెస్ట్ లు అప్రజాస్వామికం

*రామన్నపేట, ఏప్రిల్ 1 ప్రభాతవా*

హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులపై దాడిని చేయడం సరికాదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ కేంద్రంలో మంగళవారం రోడ్డుపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయమైన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఉన్న భూములను వేలం వేసి కార్పొరేట్ కంపెనీలకు అప్పచెప్పాలనే రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన సరైంది కాదని, ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలుపుతుంటే పోలీసులను ప్రయోగించి దాడి చేసి అరెస్టు చేసి కేసులు పెట్టడం అప్రజాస్వామికమని అన్నారు. 400 ఎకరాల్లో అడవిని ధ్వంసం చేసి పర్యావరణాన్ని విధ్వంసం చేసే ప్రక్రియ మానుకోవాలని రాష్ట్ర వ్యాప్తంగా నిరసన తెలుపుతున్న సిపిఎం కార్యకర్తలను అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నించారు. వెంటనే భూముల వేలాన్ని ఆపకపోతే సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త ఆందోళన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వనం ఉపేందర్ కార్యదర్శివర్గ సభ్యులు కందుల హనుమంత, బోయిని ఆనంద్ కల్లూరి నగేష్, మండల కమిటీ సభ్యులు గన్నబోయిన విజయభాస్కర్, బావండ్లపల్లి బాలరాజు, గొరిగే సోములు, నాయకులు నీల ఐలయ్య, గంటెపాక శివ కుమార్, డివైఫ్ఐ మండల అధ్యక్షుడు మెట్టు శ్రవణ్ కుమార్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్, మేడి గణేష్, మునికుంట్ల లెనిన్, అంబటి మల్లారెడ్డి, ఎర్ర రవీందర్, శానగొండ వెంకటేశ్వర్లు, పాల్వంచ జగతయ్య, సత్యం, జనపాల లక్ష్మణ్, తుర్కపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## తోటి కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*అడ్డగూడూరు, ఏప్రిల్ 01 ప్రభాత వార్త:*

అనారోగ్యంతో మృతిచెందిన తోటి కార్మికుడి కుటుంబానికి తాపీ మేస్త్రి సంఘం ఆర్థిక సహాయం అందజేశారు. లక్ష్మీదేవికాల్వ గ్రామానికి చెందిన యాదగిరి లింగయ్య అనే భవన నిర్మాణ కార్మికుడు ఇటీవల అనారోగ్యంతో చనిపోయారు. ఆ గ్రామ తాపీ మేస్త్రి సంఘం సభ్యులందరూ కలిసి బాధిత కుటుంబానికి మంగళవారం రూ. 5వెల ఆర్థిక సహాయాన్ని అందించారు. సంఘం అధ్యక్షులు రాములు, ఉపాధ్యక్షులు రవి, సభ్యులు భిక్షం, సామేలు, ముత్తయ్య, స్వామి, సురేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం నిర్వహణ అభినందనీయం

...డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి

**మునుగోడు,1ఏప్రిల్,ప్రభాతవార్త:** వేసవిలో ప్రజల దప్పిక కోసం మండల కేంద్రంలో అశ్వసేన,వానరసేన యూత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి సహకాంతో చలివేంద్రం ఏర్పాటు అభినంద నీయమని డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా మంచి కార్యక్రమాలు చేపట్టా లన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడంద్వారా ప్రజల మన్నన పొందుతారన్నారు.అశ్వసేన,వానరసేన చేసే కార్యక్రమాలు మండలంలోని యువతకు మార్గదర్శకంగా నిలవాలని అన్నారు.మంగళవారం ఆయన చలి వేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో చండూరు మార్కెట్



కమిటీ చైర్మన్ దోటి నారాయణ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు,మాజీ ఎంపిపి కర్నాటి స్వామి యాదవ్,మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న,కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యం,నన్నూరి విష్ణువర్ధన్‌రెడ్డి,జాజుల అంజయ్యగౌడ్,పాలకూరి యాదయ్యగౌడ్,పాల్వాయి చెన్నారెడ్డి, కుంభం చెన్నారెడ్డి, పందుల మల్లేష్,మాదగోని రాజేష్‌గౌడ్,దుబ్బ రవి,కురుమూర్తి దిలీప్, పందులస్వామి, నేరేడు రవివర్మ, కమిటీసభ్యులు,పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణి

మునుగోడు,1ఏప్రిల్,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్నబియ్యం పంపిణిలో భాగంగా మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదేశానుసారం మండలంలోని ఊకొండి గ్రామంలో మంగళవారం డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి లబ్దిదారులకు సన్నబియ్యం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో చండూరు మార్కెట్ కమిటి చైర్మన్ దోటి నారాయణ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు,మాజీ ఎంపిపిలు పోలగోని సత్యం,కర్నాటి స్వామి,మేడి యాదయ్య నాగలక్ష్మి,మాజీ జెడ్పీటిసి జాజుల అంజయ్య,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయిచెన్నారెడ్డి,మార్కెట్ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి,మాజీ సర్పంచులు నడింపల్లి యాదగిరి,మిర్యాల వెంకన్న,మాదగోని రాజేష్, పాలకూరి యాదయ్య, బూడిద లింగయ్య,నిమ్మల స్వామి,నాయకులు మాదగోని దేవలోకం, భీమగోని ముత్యాలు,చలిచీమల యాదగిరి,బొడ్డుపల్లి యాదగిరి, బోయపల్లి వెంకన్న,బోయపల్లి శంకర్,బోయపల్లి రాజు, బొడ్డుపల్లి సత్తయ్య, సామల వెంకటేశం,బొడ్డుపల్లి కృష్ణయ్య,దర్పల్లి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# లబ్దిదారులకు సన్నబియ్యం పంపిణి

...తహసీల్దార్ బి.శ్రీనివాస్

**మర్రిగూడ,1ఏప్రిల్,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలమేరకు మర్రిగూడ మండల కేంద్రంలో స్థానిక తహసీల్దార్ బక్క శ్రీనివాస్ మంగళవారం లబ్దిదారులకు సన్నబియ్యం పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రతీ తెల్ల రేషన్ కార్డు ఉన్న లబ్దిదారుడు ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు లబ్ది పొందాలని మండల ప్రజలను కోరారు.అదేవిదంగా రేషన్‌బియ్యం పంపిణీలో దుర్వినియోగానికి పాల్పడితే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆదేశాలమేరకు సంబందిత అధికారులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్‌రావు,మర్రిగూడ మండల అధ్యక్షులు రాందాస్



శ్రీనివాస్, మాజీ మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి అనిల్‌రెడ్డి,మర్రిగూడ మాజీ సర్పంచ్ మాస నీలిమ చంద్రశేఖర్,మేతరి యాదయ్య, బాలయ్య, వజ్రమ్మ, సత్తిరెడ్డి, మహేందర్, లోకేష్,రవి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్వీ నాయకుల అరెస్టు

చింతపల్లి,1ఏప్రిల్,ప్రభాతవార్త:



హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పాటుపడుతున్న విద్యార్థులపైన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అణచివేత ధారుణమని బిఆర్ఎస్వీ చింతపల్లి మండల అధ్యక్షులు ఆరెకంటి మురళిమాదిగ అన్నారు.మంగళవారం హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణకోసం ధర్నాకు వెళుతున్న బిఆర్ఎస్వీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉధ్యమంలో అసువులుబాసిన అమరవీరుల త్యాగాల ఫలమే హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటి అని గుర్తు చేశారు.తొలిదశ ఉధ్యమం తరువాత హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కాలక్రమంలో అనేక పేరుప్రఖ్యాతలు సాధించుకుందని,అక్కడ చదివే విద్యార్థులు విదేశాల్లో గొప్ప సేవలు చేస్తున్నారని,దేశానికి తలమానికంగా ఉన్న విద్యాసంస్థల్లో ఒకటిగా ఉన్నదన్నారు.యూనివర్సిటీ విద్యార్థులు ఎలాంటి స్వార్థంలేకుండా సమాజ హితం కోసం చేస్తున్న గొప్ప పోరాటం ఇదని ఆయన అన్నారు.హైద్రాబాద్ నగర భవిష్యత్తు కోసం విశ్వవిద్యాలయ భవిష్యత్తు కోసం పడుతున్న ఆరాటం చాలా గొప్పదని అన్నారు.అరెస్టు అయినవారిలో బిఆర్ఎస్వీ నాయకులు మిడిదొడ్డి నరసింహా,కానుగుల సురేష్,తదితరులు ఉన్నారు.

# ఇష్టారాజ్యంగా వ్యవహరించే డీలర్లపై చర్యలు తప్పవు

...మాచన రఘునందన్

మర్రిగూడ,1ఏప్రిల్,ప్రభాతవార్త:



ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రహసనం చేసేలా ఏ డీలర్ వ్యవహరించినా డీలర్‌షిప్ రద్దుకు సైతం వెనుకాడే ప్రసక్తి లేదని పౌరసరఫరాలశాఖ ఎన్ఫోర్స్‌మెంట్ డిటి మాచన రఘునందన్ హెచ్చరించారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులకు ఓ ప్రకటన విడుదల చేశారు. రేషన్ షాపులకు చేరిన సన్నబియ్యం స్టాక్‌ను పౌరసరఫరాల శాఖ ఆదేశాలు,నిర్ధేశాల ప్రకారం పంపిణి చేయాలని ఆయన స్పష్టం చేశారు.కాగా కొందరు డీలర్లు నియమ నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆయా ప్రాంతాలనుంచి ఫిర్యాదులు వచ్చాయని,ఈ పరిస్థితుల నేపథ్యంలో రేషన్‌ను మా ఇష్టంవచ్చినట్లు నిర్వహిస్తాం అన్న భావన ఉన్నవారు స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని రఘునందన్ సూచించారు.సన్నబియ్యం ఏయే ప్రాంతాల్లో ఎవరిచేత పంపిణి ప్రారంభించాలి అనే విషయాన్ని ఇప్పటికే డీలర్‌లకు సమాచారం అందించడం జరిగిందని ఆయన తెలిపారు.




# ఆలయ ప్రాంగణంలో అన్నవితరణ

చండూరు రూరల్,1ఏప్రిల్,ప్రభాతవార్త:



మండలంలోగల బంగారిగడ్డ గ్రామంలో మేకల విజయభాస్కం, మేకల నిఖిల్,మేకల ప్రవీణ్‌లు తమ సొంత ఖర్చులతో శ్రీరేణుకా ఎల్లమ్మ దేవాలయం నిర్మాణం చేశారు.ఈ సందర్భంగా మంగళవారం వారు ఆలయ ప్రాంగణంలో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి దేవస్థానం డైరెక్టర్ బోయపల్లి రాములు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రేషన్ మాఫియాకు బేడీలు ఖాయం

....మాచన రఘునందన్



**నాంపల్లి,1ఏప్రిల్,ప్రభాతవార్త:** రేషన్ బియ్యం దందా అలవాటు చేసుకున్న వాళ్లను హిస్టరీ షీటర్‌గా నమోదు చేసి జైలుకు పంపడం ఖాయమని పౌర సరఫరాలశాఖ ఎన్ఫోర్స్‌మెంట్ డిటి మాచన రఘునందన్ హెచ్చరించారు. మంగళవారం ఆయన నాంపల్లిలో మాట్లాడారు.కొందరు వ్యక్తులు గత కొంతకాలంగా రేషన్ బియ్యం దందా చేయడమే అలవాటుగా చేసుకున్నారని, పోలీసులు కేసులు పెట్టగానే నిందితులు ఎలాగోలా విడిపించుకుని తిరిగి దందాకు తెరతీస్తున్నారని అన్నారు.ఇలాంటివారిపై పకడ్బంధీగా జైలుకు వెళ్లేలా కేసులు పెట్టనున్నట్లు ఆయన తెలిపారు.

# బిజెపి ఆధ్వర్యంలో ధరఖాస్తుల స్వీకరణ

చండూరు రూరల్,1ఏప్రిల్,ప్రభాతవార్త:

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరుగ్యారెంటీలను అమలను చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చినా నేటికీ అమలు చేయక పోవడంతో ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని బిజెపి అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ కాసాల జనార్ధన్‌రెడ్డి అన్నారు.మంగళవారం మండలం లోని గుండ్రపల్లి గ్రామంలో బిజెపి ఆధ్వర్యంలో అర్హతగలవారినుండి ధరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు.ఈ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజు దగ్గరలో ఉందని అన్నారు.ఈ కార్యక్రమలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు,జిల్లా అధికార ప్రతినిధి నకిరేకంటి లింగస్వామి,సీనియర్ నాయకులు బొబ్బల మురళీ మనోహర్‌రెడ్డి,జిల్లా నాయకులు సోమ నరసింహ,యువమోర్చా రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్‌రెడ్డి,జిల్లా నాయకులు ఏనుగు వెంకట్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు నలపరాజు యాదగిరి,మండల నాయకులు దాసరి శంకర్,తిరుమని కృష్ణయ్య,నాయకులు కటుకూరి రామలింగం,నలపరాజు సత్తయ్య,సరికొండ సైదులు,నీలకంఠం నగేష్,గోళ్లూరి శేఖర్,స్థానిక బూత్ అధ్యక్షులు తిరుమని సత్యనారాయణ,నాయకులు అనిమల్ల కృష్ణయ్య, తిరుమని శివ,ఎలవర్తి ప్రవీణ్,చేపూరి తిరుమలేష్ ,కారింగు స్వామి, దామెర కిరణ్,ఎలవర్తి సైదులు,తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి నిర్ణయం పై హర్షం



చిట్యాల, ఏప్రిల్ 1, ప్రభాతవార్త

రిటైర్డ్ ఉద్యోగులను తొలగించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయంపై గుత్తా యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ సెన్సార్ బోర్డు సభ్యుడు వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. రిటైర్డ్ ఉద్యోగస్తులను మళ్లీ తిరిగి విధులకు తీసుకొని వారికి లక్షల రూపాయల జీతాలు ఇచ్చుకుంటూ, ప్రభుత్వానికి భారంగా అయినా 6500 పైచిలుకు ఉద్యోగస్తులని తొలగిస్తూ తీసుకున్న నిర్ణయానికి రాష్ట్ర నిరుద్యోగులంతా హర్షం ప్రకటిస్తున్నారని అన్నారు. రిటైర్ అయిన ఉద్యోగస్తుడికి ఒక్కొక్కరికి రెండు ,నుంచి మూడు లక్షల రూపాయలు జీతం ఇస్తూ, వారినీ అలగే ఉంచాల్సిన అవసరం ఏందో గత ప్రభుత్వ నాయకులు చెప్పాలని డిమాండ్ చేశారు. రిటైర్ అయిన వారికి సెటిల్మెంట్ డబ్బులు ఇవ్వలేక వారిని అలాగే కంటిన్యూ చేస్తూ, వారికి పెన్షన్ ఇస్తూ మరియు జీతాలు ఇస్తూ కంటిన్యూ చేయడం వల్ల ఎన్నో ఆశలు పెట్టుకున్న నిరుద్యోగ యువత కుతుంబాలు బాధపడుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. 25 వేల కు ఔట్సోర్సింగ్ చేయడానికి ఎంతోమంది రెడీ గా ఉన్నారనీ, వారిని ఈ రిటైర్మెంట్ ఉద్యోగుల స్థానంలో భర్తీ చేస్తే 30 వేల ఉద్యోగాలు భర్తీ చేయవచ్చనీ అన్నారు.




# బహుజన వీరుడు సర్వాయి సర్ధార్ పాపన్న గౌడ్

### 361 ఏళ్ల క్రితమే గోల్కొండ కోటపై జెండా

### నేడు కట్టంగూరులో పాపన్న గౌడ్ 315వ వర్ధంతి వేడుకలు

**కట్టంగూర్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త** రాచరికపు వ్యవస్థ నీడలో జమీందార్లు, జాగీర్దాల అరాచకాలను సహించలేక కడుపుమండి కత్తి పట్టిన వీరుడతను. దళిత, బహుజనులు ఏకమై పోరాడితేనే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సామాన్యుడు. పూర్వపు వరంగల్ జిల్లా రఘునాథపల్లి మండం ఖిలాషాపూర్‌ను కేంద్రంగా చేసుకొని మొఘలుల ఆధిపత్యాన్ని ఎదిరించి గోల్కొండ కోటపై జెండా ఎగురవేశాడు. అతడే బహుజన వీరుడు సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్.

### నేడు ఆయన వర్ధంతి సందర్భంగా ప్రత్యేక కథనం.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 1650 ఆగస్టు 18న రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్‌లో జన్మించారు. తండ్రి చిన్నతనంలోనే మృతిచెందగా తల్లి సర్వమ్మ అన్నీతానై పెంచింది. పాపన్న గౌడ్ కల్లుగీత వృత్తిని కొనసాగిస్తూ యుక్త వయస్సులో భూస్వాములు, దేశ్‌ముఖ్‌ల దాష్టీకాలను ఎదిరించి పోరుబాట పట్టాడు. కాకతీయుల పాలన ముగిసిన 300 ఏళ్ల తర్వాత 1650 నుంచి 1709 వరకు పాపన్న గౌడ్ ప్రస్థానం ఉన్నట్లు తెలుస్తున్నది. కుందేలు కుక్కను తరిమిన చోటుగా చరిత్ర గాంచింది. 18వ శతాబ్దంలో ఢిల్లీ సామ్రాజ్యాధిపతులైన మహ్మదీయ ప్రభువులతో పోరాడడంతో పాటు నిజాం నిరంకుశవాదుల దుర్మార్గాలకు వ్యతిరేకంగా పోరాడిన ఈ గొప్ప ప్రాంతం పర్యాటక కేంద్రంగా ఉంది.

ఈ కోటకు నాలుగు వైపులా బురుజులున్నాయి. మధ్యలో ఎత్తైన మరో బురుజు ఉంది. ఒక బురుజు నుంచి మరో బురుజు వైపు నడిచి వెళ్లేందుకు సరిపడా వెడల్పైన స్థలం ఉంది. శత్రువులను ఎదుర్కొనేందుకు వీలుగా కోట గోడపై పిట్ట గోడలకు అనువైన రంధ్రాలు ఉండడంతో పాటు ఈ కోట నుంచి బయటకు వెళ్లేందుకు మూడు సొరంగాలున్నాయి. ఒక్కటి కోట మధ్యభాగం నుంచి బయట ఉన్న మంచినీటి బావికి వెళ్తుంది. మరొకటి బురుజుపై నుంచి కోట మధ్యభాగానికి, మూడోది తాటికొండ కోటకు మార్గం ఉన్నట్లు చరిత్ర చెబుతోంది. ఉత్తరం వైపు నాంచారి బావి ఉన్నట్లు తెలుస్తున్నది.



### అంతర్జాతీయంగా పాపన్న ఖ్యాతి

పాపన్న అంతర్జాతీయ ఖ్యాతిగాంచారు. సర్దార్ చరిత్రను ఆంగ్లేయ కవి జే.యే.బోయేల్ ఇండియన్ అంటిక్వేరి పత్రికలో 1874లోనే రాశారు. పాపన్న వీరత్వానికి గుర్తుగా లండన్ మ్యూజియంలో విగ్రహాన్ని పొందుపరిచారు. చరిత్రను పరిశోధించి తెలుగు యూనివర్సిటీ మాజీ వీసీ దివంగత ఆచార్య పేర్వారం జగన్నాథం, పీహెచ్‌డీ తీసుకుని పాపన్న తెలంగాణ ప్రాంతంలోని ఖిలాషాపురానికి చెందినవాడని రుజువు చేశారు. ప్రముఖ కవులు మల్లంపల్లి సోమశేఖర్‌శర్మ, ఆదిరాజు వీరభద్రరావు, చోల్లేటి నృసింహాశర్మ రామరాజులు పాపన్న చరిత్రను వెలుగులోకి తెచ్చారు.

### నేడు కట్టంగూర్ మండల కేంద్రంలో పాపన్న గౌడ్ విగ్రహం వద్ద 315వ వర్ధంతి వేడుకలు

కట్టంగూరు మండల కేంద్రంలో కేంద్రంలో గౌడ ఐక్య ఉద్యోగుల వేదిక ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హరిజన, గిరిజన, దళిత, బహుజనులంతా ఆ సరే ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని విశ్రాంతి ఉపాధ్యాయుడు, గౌడ ఐక్య ఉద్యోగుల వేదిక చైర్మన్ ఎరుకల సత్తయ్య, పోగుల నగేష్ గౌడ్, చనగోని శ్రీనివాసులు, ఎరుకల లక్ష్మీనారాయణ గౌడ్ తదితరులు పిలుపిచ్చారు.

## తోటి డ్రైవర్ కుటుంబానికి మేమున్నామంటూ...

చిట్యాల రూరల్, ఏప్రిల్ 01, ప్రభాతవార్త :



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఓలారీ డ్రైవర్ కుటుంబానికి తోటి డ్రైవర్లుమేమున్నామంటూ... ఆర్థిక భరోసాన్నిచ్చి అండగా నిలిచారు. చిట్యాల మండలంలోని ఏపూర్ గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ గుమ్మి చరణ్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. దీంతో ఆగ్రామంలోని విఘ్నేశ్వర డ్రైవర్స్ అసోసియేషన్ తరుపున సమకూర్చిన రూ. 83,600 నగదును మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయంగా అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈకార్యక్రమంలో విఘ్నేశ్వర డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంపల్ల మోహన్ రెడ్డి, అయితగోని స్వామి, అంతటి నరేష్, పాలెం శంకరయ్య, అంజయ్య, లింగయ్య, శేఖర్,రవి,ఎంపల్ల వెంకట్ రెడ్డి, సామ లింగారెడ్డి, పంతంగి లింగస్వామి గౌడ్,బొంగు వెంకటేశం, బాతరాజు ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## లారీ డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక చేయూత

చిట్యాల రూరల్, ఏప్రిల్ 01, ప్రభాతవార్త :



చిట్యాల మండలంలోని ఏపూర్ గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ కూరాకుల ధనుంజయ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ మేరకు ఆగ్రామానికి చెందిన ఏపూర్ లారీ ఓనర్స్ అసోసియేషన్ తరుపున బాధిత కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉండేందుకు రూ. 75వేలు నగదును మంగళవారం మృతుడి కుటుంబసభ్యులకు ఆర్థిక సాయంగా అందజేసి ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ డ్రైవర్స్ సంక్షేమానికి లారీ ఓనర్స్ అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తుందని, ఆపద సమయంలో లారీ డ్రైవర్లకు యూనియన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంపల్ల మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు పాలెం శంకరయ్య, అంజయ్య, అయితగోని స్వామి, అంతటి నరేష్, ఎంపల్ల వెంకట్ రెడ్డి, బొంగు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు అక్రమ అరెస్టులను ఖండించండి

...సిపిఎం

గట్టుప్పల్,1ఏప్రిల్,ప్రభాతవార్త:



సిపిఎం నాయకుల ముందస్తు అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని,వెంటనే బేషరతుగా విడుదల చేయాలని సిపిఎం జిల్లా కమిటీ మెంబర్ కర్నాటి మల్లేశం డిమాండ్ చేశారు.సిపిఎం గట్టుప్పల మండల నాయకులను పోలీసులు మంగళవారం తెల్లవారుజామున పోలీసులు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైద్రాబాద్ సెంట్రల్ భూముల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయా లకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ఆంధోళకు మద్దతుగా నిలవడం, ప్రజా సమస్యలపై పోరాడటం సహించలేక అక్రమ అరెస్టులు చేస్తున్నారని విమర్శించారు.అక్రమ అరెస్టులతో ఉధ్యమాన్ని ఆణచలేరని స్పష్టం చేశారు.యూనివర్సిటీ 400 ఎకరాల భూమిని అమ్మడం సిగ్గుచేటన్నారు. తక్షణమే జిల్లా వ్యాప్తంగా అరెస్టు చేసినవారిని విడుదల చేయాలని, లేనిపక్షంలో సిపిఎం తీవ్ర ఆంధోళన చేపడుతుందని హెచ్చరించారు. అరెస్టు అయినవారిలో మండల కమిటీ సభ్యులు కర్నాటి వెంకటేశం, కకునూరి నగేష్,పెదగాని నరసింహ,గుమ్మకొండ యాదగిరిరెడ్డి ఉన్నారు.

## శ్రీ సీతారాముల కళ్యాణంలో పాల్గొనాలి

కొండమల్లేపల్లి,1ఏప్రిల్,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని శ్రీ సీతారామ చంద్రమౌళీశ్వర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం జరిగే శ్రీ సీతారాముల కళ్యాణంలో మండల పరిధిలోని ప్రజలందరూ పాల్గొని కళ్యాణంను తిలకించాలని ఆలయ కమిటీ చైర్మన్ నాయిని మాధవరెడ్డి కోరారు.మంగళవారం ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మద్యాహ్నం శ్రీ సీతారాముల కళ్యాణం,తలంబ్రాలు,అన్నదానం నిర్వహించబడుతుందని అన్నారు.భక్తులు సకాలంలో హాజరై కళ్యాణాన్ని తిలకించి,తీర్ధ ప్రసాదాలు స్వీకరించాలన్నారు. సాయంత్రం శ్రీ సీతారాముల ఊరేగింపు గ్రామ పురవీధులగుండా జరుగుతుందని తెలిపారు.కళ్యాణందగ్గర కూర్చునే దంపతులు రూ.516లు ముందురోజు చెల్లించి రసీదు తీసుకోగలరని కోరారు.ఈ సమావేశంలో ఆలయ ముఖ్య సలహాదారు నీలా లక్ష్మయ్య,మాజి కోశాధికారి మైలా బుచ్చిరెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు బూడిద వెంకటయ్య, ఊట్కూరి వేమనరెడ్డి,దాచేపల్లి నరేందర్,కుంభం యాదగిరిగౌడ్,ఆకుతోట లక్ష్మినారాయణ,చెట్లపల్లి శ్రీనివాసులు,రావుల సత్యనారాయణ,నీలా విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ

**నిడమనూరు ప్రభాతవార్త ఏప్రిల్ 1** నిడమనూరు మండలం వెంకన్నగూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు అట్టడుగు వర్గాల ప్రజలకు సన్న బియ్యం ఇవ్వాలని ఉద్దేశంతో చేపట్టిన కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ యూత్ ప్రధాన కార్యదర్శి ఎడవల్లి వల్లబ్ రెడ్డి బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అంకతి సత్యం మట్టా రెడ్డి, కొండారు చంద్రశేఖర్, శివ మారయ్య,నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పథకం నిరుపేదల ఆత్మగౌరవ పథకం చరిత్రలో నిలిచిపోయే పథకం

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**





**నల్గొండ. ప్రతినిధి .ప్రభాతవార్త ఏప్రిల్ I.** రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఉగాది రోజున ప్రతిష్టాత్మ కంగా ప్రారంభించిన సన్న బియ్యం పథకం పంపిణీలో భాగంగా మంగళవారం ఆయన నల్గొండ జిల్లా, కనగల్ మండలం, జి .ఎడవల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్య క్రమాన్ని ప్రారంభించారు. అంతేకాక గ్రామంలో నాలుగు కోట్ల 63 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో మంత్రి మాట్లాడుతూ పేదలు సైతం పెద్దల మాదిరిగానే సన్న బియ్యం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకు వచ్చాము . గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, తమ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులకు 20 లక్షల మందిని రేషన్ కార్డులలో పేర్లు చేర్పించడం జరిగిందన్నారు. 3 కోట్ల పది లక్షల మందికి సన్నబియ్యాన్ని ఇవ్వనున్నా ము . 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనున్నామని చెప్పారు. కనగల్ మండలంలో 20 ఏండ్ల కింద ఒక్కొక్కటి లక్ష రూపాయలతో తాను 500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని ,ఇప్పుడు మళ్లీ ఐదు లక్షలతో ఇల్లు కట్టిస్తామ ము. ఉచిత బస్సు, రైతు బీమా, రైతు భరోసా, ఎల్పిజి కనెక్షన్ లను తమ ప్రభుత్వం ఇవ్వడం జరిగిందన్నారు. ఉచిత బస్సు సౌకర్యం కోసం ఇప్పటివరకు 4000 కోట్లు ఖర్చు చేశా ము .గత ప్రభుత్వం దక్షిణ తెలంగాణను ఎండబెట్టి ఆంధ్రకు నీళ్లు తీసుకెళ్లిందని, ఎస్ఎల్బిసిని పట్టించు కోలేదని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 4518 కోట్లు బడ్జెట్లో కేటాయించామని ,ఎస్ఎల్బీసీ టన్నెల్ మిషన్ చెడిపోతే అమెరికా నుండి తెప్పించి బాగు చేయించి పనులు మొదలుపెట్టినప్పటికీ దురదృష్టవశాత్తు అటు వైపు నుండి టన్నెల్ కూలిపోవడం వల్ల పనులు ఆగిపోయాయని, సంవత్సరంలోగా టన్నెల్ పూర్తి చేస్తామని తెలిపారు. కనగల్ మండలంలో 80 కోట్ల రూపాయలతో రోడ్ల పనులు చేపట్టడం జరిగింది, అన్ని గ్రామాలలో డ్రైన్లు, రోడ్లు వేయి స్తున్నామని, ప్రతి గ్రామంలో డ్రైనేజీ వేశాకే రోడ్లు వేస్తున్నా ము.జి ఎడవెల్లి చెరువు అలుగు గండి మరమ్మతుకు కోటి 30 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని వారం రోజుల్లో పనులు ప్రారంభిస్తా ము రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం అనే మరో అద్భుత పథకం తీసుకువచ్చిందని , ఈ పథకం కింద స్వయం ఉపాధి పొందేందుకు ఏప్రిల్ 14 వరకు ప్రభుత్వం గడువు పొడిగించిం ది ఒక్కొక్కరికి నాలుగు లక్షల రూపాయల వరకు స్వయం ఉపాధి పొందేందుకు అవకాశం ఉందని, అందువలన నిరుద్యోగ యువతా దీన్ని సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. తమ ప్రభుత్వం 50 వేల ఉద్యోగాలను ఇప్పటివరకు భర్తీ చేసిందని ,ఇందిరమ్మ ఇండ్ల కు పేదలను గుర్తించాలని ఆయన కోరారు. కనగల్ ఆసుపత్రిని అభివృద్ధి చేయడం జరిగిందని ,పిల్లల్ని బాగా చ దివించాలని ,ఆరోగ్యంగా ఉండాలని, ఏడవల్లి గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలని ఆయన జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈనెల 7న బక్కతాయికుంట, నర్సింగ్ బట్ల లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు శంకు స్థాపన చేస్తున్నామని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా రేషన్ కార్డు దారులు, రెసిడెన్షియల్ పాఠశాలలు, పాఠశాల, హాస్టల్ విద్యార్థులు, అందరికీ సన్న బియ్యం పంపిణీ చేసేందుకు రైతులు సన్నధాన్యాన్ని ఎక్కువగా పండించాలని, రాష్ట్ర ప్రభుత్వం సన్నధాన్యాన్ని ప్రోత్స హించడంలో భాగంగా గ్రేడ్ ఏ ధాన్యాన్ని 2320 రూపాయలు క్వింటాలకు చెల్లించి కొంటున్నదని, అలాగే 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని తెలిపారు. సన్న బియ్యం ఉత్పాదన తక్కువగా ఉన్నప్పటికీ రైతులు సన్న ధాన్యం ఎక్కువగా పండించినప్పుడే సన్న బియ్యం పంపిణీకి అవకాశం ఉంటుందని తెలిపారు అంతకుముందు మంత్రి ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అంతేకాక 28 లక్షల రూపాయలతో నిర్మించనున్న మూడు సిసి రోడ్లపనులకు, 3 కోట్ల45 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న 7 నూతన గ్రామీణ రహదారుల పనులకు, 70 లక్షల రూపాయలతో చేపట్టే ఒక రోడ్డు నిర్వహన పనులకు, మరో 20 లక్షల రూపాయల వ్యయంతో డిఎంఎఫ్టీ కింద చేపట్టనున్న ఒక పనికి శంకుస్థాపన చేశారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్, అనూప్ రెడ్డి తదితరులు మాట్లాడారు. నల్గొండ ఆర్డీవోవై. అశోక్ రెడ్డి, ఇన్చార్జ్ డి ఎస్ ఓ హరీష్ , డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి, డిసిఓ పత్యా నాయక్,, పంచాయతీరాజ్ ఈ ఈ గిరిధర్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు .

# ప్రభుత్వ నిర్బంధాన్ని ఖండిస్తూ అక్రమ అరెస్టులను వ్యతిరేకించండి

**సిపిఎం మండల కార్యదర్శి నల్ల వెంకటయ్య పిలుపు**



**దేవరకొండ, ఏప్రిల్ 01, ప్రభాతవార్త :** హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల మీద, యూనియన్ నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని సిపిఎం మండల కమిటీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని, హెచ్ సీ యు భూముల రక్షణ కోసం సిపిఎం ఆధ్వర్యంలో మంగళ వారం నిర్వహిస్తున్న ధర్నాకు వెళ్లకుండా ముందస్తుగా సిపిఎం నాయకులను జిల్లా వ్యాప్తంగా ఎక్కడికక్కడ సిపిఎం నాయకత్వాన్ని అక్రమంగా అరెస్టు చేయడాన్ని అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకించాలని సిపిఎం మండల కార్యదర్శి నల్ల వెంకటయ్య కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాల మీద, నాయకుల మీద నిర్బంధం పెరిగిందని వారు విమర్శించారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నాయకులు అనేక మాయ మాటలు చెప్పారని ఇప్పుడు అధికారం చేపట్టాక గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఈ ప్రభుత్వం కూడా అనుసరిస్తుందని మండిపడ్డారు. తమ ప్రభుత్వ మనుగడ కోసం ప్రభుత్వ భూములను అమ్ముకోవడమెట్లా అది కరెక్ట్ నే అని ప్రశ్నించారు. 400 ఎకరాల సెంట్రల్ యూని వర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వము ఇప్పటికైనా విరమించుకోవాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాలను, విద్యా వ్యవస్థను బలోపేతం చేయవలసిన దశలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవ హరిస్తున్నదని అన్నారు. యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనకకు తీసుకొని అమ్మకానికి పెట్టిందని ఇప్పటికైనా విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూమిని అమ్మకానికి పెట్టవద్దని, యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించా లని హైదరాబాద్ సెంట్రల్ యూని వర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ నాయకత్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడు తున్నారని అన్నారు. ఉన్నట్టుండి సోమవారం పెద్ద ఎత్తున పోలీసులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తూర్పు క్యాంపస్‌లోకి బుల్డోజర్లతో ప్రవేశించడాన్ని , ప్రభుత్వం ఎంపిక చేసిన 400 ఎకరాల స్థలం దాటి తూర్పు క్యాంపస్ స్థలంలో కూడా చదును చేయడాన్ని ఖండిస్తున్నామని తెలిపారు. అమ్మొద్దని ప్రశ్నిస్తున్నా విద్యార్థులను అరెస్టు చేయడం, పోలీస్ స్టేషన్లల్లో నిర్బం ధించారని పైగా మరోసారి ఆందోళన చేయ బోమని అంగీకరిస్తూ వీడియో చేస్తేనే విడుదల చేస్తామని ఒత్తిడి చేయడం ఇది అభ్యంతరకరం, అప్రజాస్వామిక మని దీనిని ప్రజ లందరూ ఖండిం చాలని కోరారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వా మికంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నామని, 400 ఎకరాల భూమి అమ్మకం ప్రయత్నాలను విర మించాలని, విద్యార్థుల మీద కేసులు ఉపసంహా రించకోవాలని, తక్షణం అరెస్టు చేసిన విద్యార్థు లను, రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం నాయకత్వాన్ని వెంటనే విడుదల చేయాలని వెంకటయ్య డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో సిపిఎం నాయకులు. ఒడపల్లి యాదగిరి బిజిలి లింగయ్య మలిగిరెడ్డి పర్వత రెడ్డి నల్ల శీను బుడిగ వెంకటేష్ ఎండి రహీం పాతనబోయిన జ్యోతి మైనం నరసింహ ఎండి షేక్ ఇక్బాల్ వాలి అంకురి నరసింహ కె. వెంకటయ్య పర్వతం శివలింగం తదితరులు ఉన్నారు

## నల్లగొండ వార్త

# పట్టించుకునే నాధులు లేరు"కథనంపై స్పందించిన జిల్లా కలెక్టర్ త్రిపాఠి

*మునుగోడు ఏప్రిల్ 01 ప్రభాత వార్త*




పట్టించుకునే నాధులు లేరు.. పట్టా రద్దుచేయ్ మహాప్రభు అనే కథనం మంగళవారం ప్రభాత వార్త పత్రికలో పచురితమైన కథనానికి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పందించారు. ఈ విషయమై చండూరు ఆర్డీవో శ్రీదేవి ని వివరాలు కోరగా మద్ది సాయిలు ట్రిబ్యునల్ తల్లిదండ్రుల వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టం 2007 కింద ఫిర్యాదు చేసుకున్నాడని తెలిపారు. అయితే నాలుగు రోజుల క్రితమే ఈ కేసును విచారణ నిర్వహించామని మద్ది సాయిలు మొదటి భార్య చనిపోయిన తర్వాత రెండవ భార్యను పెళ్లి చేసుకున్నాడని ఇరువురి భార్యల కుటుంబ సభ్యులు కలిసి నల్లగొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఓఎస్ నెంబర్ 76 కేసు నమోదు అయి పెండింగ్ లో ఉందని తెలిపారు. ఈ కేసు సీనియర్ సిటిజన్ మేనేజ్మెంట్ చట్టం కిందికి రాదని అయినప్పటికీ వార్త పత్రిక ద్వారా తెలియజేసినందున మానవీయ దృక్పథంతో వారికి న్యాయపరమైన సహాయం చేసేందుకు మేము సిద్ధంగా ఉన్నామని చండూర్ ఆర్డిఓ తన నివేదికలో పేర్కొన్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

# భవన నిర్మాణ కార్మిక సభను జయప్రదం చేయండి

**...పల్లా దేవేందర్‌రెడ్డి పిలుపు**

*కొండమల్లేపల్లి,1ఏప్రిల్,ప్రభాతవార్త:*



భవన నిర్మాణ కార్మిక సంఘం(ఏఐటియుసి)నల్లగొండ జిల్లా 7వ మహాసభను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా దేవేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం కొండమల్లేపల్లిలోని ఏఐటియుసి కార్యాలయంలో జరిగిన పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికుల సమగ్ర చట్టాన్ని తీసుకురావడానికి ఏఐటియుసి ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు నిర్వహించి 1996లో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని తీసుకురావడంకోసం కృషి చేయడం జరిగిందని తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, భవిష్యత్తులో జరగబోయే పోరాటాలపై ఈ సభలలో చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 12వ తేదీన నల్లగొండలోని ఎస్వీఆర్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా 7వ మహాసభ జరుగు తుందని భవన నిర్మాణ కార్మిక రంగంలో పని చేస్తున్న కార్మికులంతా అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఇంద్రయ్య, అమరవాది నగేష్, పాల్వాయి యాదగిరి, బొడ్డుపల్లి భిక్షం, భూతరాజు సైదులు, ఎస్‌కె జావేద్, కొండమీది సైదులు, పొట్ట ప్రకాష్, చిలకరాజు శ్రీను, కొంగల వెంకటయ్య, బొడ్డుపల్లి శ్రీను, టైల్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హామీలను ప్రశ్నిస్తే జైలుకు పంపిస్తారా

**సన్న బియ్యం నిధులు కేంద్ర ప్రభుత్వానివే**

**జిల్లా బిజెపి అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి**

*నేరేడుచర్ల ఏప్రిల్1 (ప్రభాతవార్త)*



రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలును ప్రశ్నిస్తే జైలుకు పంపిస్తారని సూర్యాపేట జిల్లా బిజెపి అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి ప్రశ్నించారు, మంగళవారం సాయంత్రం నేరేడుచర్ల లోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మోతెలో ప్రభుత్వ పథకాలపై ప్రశ్నించిన బిజెపి నాయకుడు శంకర్ నాయక్ పై అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు, రాష్ట్ర ప్రభుత్వం నేటి నుండి అమలు చేస్తున్న సన్నబియ్యం పథకం పరిశీలనకు వెళ్లిన బిజెపి నేతలను కాంగ్రెస్ పార్టీ నేతలు దాడులకు పాల్పడతామని కేసులు నమోదు చేయిస్తామని బెదిరించడం ప్రజాస్వామికమని హెచ్చరించారు, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్నామని ప్రచారం చేస్తున్న సన్నబియ్యం 10 వేల కోట్ల నిధులు కేంద్ర ప్రభుత్వాన్నివేనని, రాష్ట్ర ప్రభుత్వం కేవలం 2000 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేస్తుందన్నారు, సన్నబియ్యానికి రైతుల నుండి కొనుగోలు, రవాణా, సంచులకి, సంచులకు కట్టే తాడు, కూలీల ఖర్చులు మొత్తం కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందని, అంతేకాకుండా కరోనా సమయం నుండి 2029 సంవత్సరం వరకు కేంద్ర ప్రభుత్వం ఉచితంగా బియ్యం చేస్తున్న విషయం విధితమేనని పేర్కొన్నారు, సన్న బియ్యం పథకంలో అత్యధిక నిధులు కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో పెట్టకపోవడం సమంజసం కాదని అన్నారు, హామీలు తప్ప ఇప్పటివరకు ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదన్నారు, ప్రభుత్వ వైఫల్యాలతో ఓటమి పాలవుతామని స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదని ఆరోపించారు, సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాల భూమి ప్రభుత్వ భూమిని అమ్మడానికి ప్రయత్నిస్తున్న విషయాన్ని బిజెపి పార్టీ ఖండిస్తుందని అన్నారు, ప్రభుత్వం ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలతోపాటు 420 గ్యారెంటీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప ఏ ఒక్క హామీ పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని ఆరోపించారు, రైతుల పంట పొలాలకు నీరందక ఎండిపోతున్న చర్యలు తీసుకోలేదని అన్నారు, గత ప్రభుత్వం వైఫల్యాలని విమర్శిస్తూ బడ్జెట్ కు మించి హామీలు ఇచ్చి అమలు చేయడం లేదని విమర్శించారు, బిజెపి పార్టీ స్థానిక సంస్థల్లో బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు, ఈ సమావేశంలో పట్టణ బిజెపి అధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు తాళ్ల నరేందర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు బాల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు పల్లెపంగ వీరబాబు, పాలకీడు మండల పార్టీ అధ్యక్షుడు నర్సి నాయక్, మండల ప్రధాన కార్యదర్శి లాజర్, జిల్లా కమిటీ సభ్యులువిజయభాస్కర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు సంకల మద్ది సత్యనారాయణ రెడ్డి, కొత్తూరు వెంకటేశ్వర్లు, ఉరిమల రామ్మూర్తి, శంకర్ రెడ్డి, కాలం నాగయ్య పాల్గొన్నారు,

## ఘనంగా సన్న బియ్యం పంపిణీ

*గరిడేపల్లి, ఏప్రిల్ 1, (ప్రభాతవార్త*



జిపిఎల్ 2 :గరిడేపల్లి మండలంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అట్టహాసంగా, ఉల్లాసం గా, ఉత్సాహంగా మంగళ వారం ప్రారంభించారు. మండల కేంద్రమైన గరిడేపల్లి లో తహసిల్దార్ కవిత, డిటిసిఎస్ రాజశేఖర్, సివిల్ సప్లై అధికారి ప్రమోద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, మాజీ జడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలంలో ఉన్న 32 రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఉదయం నుంచి అన్ని గ్రామాల్లో రేషన్ దుకాణాల వద్ద లబ్ధిదారులు బారులు తీరారు. మండలంలోని 32 గ్రామపంచాయతీ పరిధిలో స్థానికంగా ఉన్న అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాలను నిర్వహించారు. వేసవి కాలం కావడంతో రేషన్ దుకాణాల ముందు వచ్చిన లబ్ధిదారులకు ఇబ్బంది లేకుండా టెంట్లు కూడా వేశారు. సాయంత్రం 6 గంటలకు కూడా రేషన్ దుకాణాల నుంచి లబ్ధిదారులు సన్నబియ్యాన్ని తీసుకుపోవటం కనిపించింది. కార్యక్రమంలో మండలంలోని ప్రభుత్వ అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ ్ర నాయకులు పాల్గొన్నారు.

## సెంట్రల్ యూనివర్సిటీ భూములు వేలం వేయవద్దు

*గరిడేపల్లి, ఏప్రిల్ 1, (ప్రభాతవార్త :*



హైదరాబాదులోని సెంట్రల్ యూనివర్సిటీ కి సంబంధించిన 400 ఎకరాల ప్రభుత్వ భూమిని వేలం వేయవద్దని మండల సిపిఎం కార్యదర్శి షేక్ యాకూబ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ నిరసన తెలిపేందుకు వెళ్తుంటే పోలీసులు అరెస్టు చేసి నిర్బంధించటం సరైనది కాదన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన ప్రభుత్వ భూములను రాష్ట్ర ప్రభుత్వం వేలం వేయాలని చూస్తున్నదని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ భూములను వేలం వేయడాన్ని సిపిఎం పార్టీ వ్యతిరేకిస్తుందని ఆయన తెలిపారు. భవిష్యత్తులో యూనివర్సిటీలో అనేక హంగులతో కొత్త టెక్నాలజీతో ముందుకు పోవాల్సిన అవసరం ఉందని అలాంటి యూనివర్సిటీ భూములను వేలం వేయటం ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య, మండల కమిటీ సభ్యులు దోసపాటి భిక్షం, శ్రీనివాస్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ సన్నబియ్యం పథకం చారిత్రాత్మకం

*కోదాడ, ఏప్రిల్ 1, (ప్రభాతవార్త:*





దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డుల ద్వారా పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పథకం చారిత్రాత్మకంగా నిలిచిపోతుం దని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు , టి పి సి సి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీ ్మ నారాయ ణ రెడ్డి ,జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావులు అన్నారు. మంగళవారం పట్టణం లోని పలు వార్డులలో ఆర్డీవో ఆర్ సూర్యనా రాయణ తో కలిసి లబ్ధిదారులకు సన్నబియ్యాన్ని పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. పేదలకు పట్టెడు అన్నం పెట్టి కడుపు నింపి ఆకలి తీర్చాలని ప్రభుత్వం ఈ పథకం ప్రారంభించింది అన్నారు. సన్న బియ్యం పథకం ప్రవేశ పెట్టేందుకు కృషి చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకమైన ఈ పథకాన్ని ప్రారంభించేందుకు హుజూర్నగర్ రావడం ఎంతో గర్వకారణం అన్నారు. ఆర్డీవో సిహెచ్ సూర్యనారాయణ మాట్లాడుతూ రేషన్ డీలర్లు సన్న బియ్యం పథకాన్ని ఎటువంటి అవకతవకలు లేకుండా లబ్ధిదారులకు సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమాదేవి, డిటి రామిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్, మాజీ సర్పంచ్ పార సీతయ్య, టి పి సి సి ప్రచార కమిటీ కన్వీనర్ కె ఎల్ ఎన్ ప్రసాద్, నాగమల్లేశ్వరి, డాక్టర్ బ్రహ్మం, యేసయ్య తదితరులు పాల్గొన్నారు.

## బి యస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నరసింహారావు


*హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 1, (ప్రభాత వార్త :*



హుజూర్ నగర్ పట్టణ పరిధిలోని మాధవరాయని గూడెం కు చెందిన కొండమీది నరసింహారావు ను సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్, జోనల్ కోఆర్డి నేటర్ దయాకరన్ మోర్య నియ మిస్తూ నియామక ఉత్తర్వులు అందించారు. సూర్యా పే ట జిల్లాలో కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా సమీక్ష సమా వేశంలో భాగంగా ఈ నియామ కం చేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్, జోనల్ కోఆర్డి నేటర్ దయాకరన్ మోర్య లు మాట్లాడుతూ బహుజన మహనీయులు బడుగు, బల హీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం గతం లో చేసిన పోరాటా న్ని కొనసాగించాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని గుర్తు చేశారు. అలాగే భారత దేశ ప్రజ లందరికీ ప్రాణ వాయువు లాంటి భారత రాజ్యాంగం ప్రమాదంలో పడుతుందని దాన్ని కాపాడాల్సి న బాధ్యత బహుజన ఉద్యమ నాయకుల మీద ఉంద ని అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ప్రజలందరినీ నిరంత రం జాగృతం చేస్తూ వచ్చే స్థానిక ఎన్నికల లో పోటీ లో నిలబడాల ని సూచించారు.

## మంత్రి ఉత్తమ్ దంపతుల పెళ్లి రోజు వేడుకలు

**రోగులకు పండ్లు పంపిణీ**



*హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 1, (ప్రభాతవార్త*

:భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, పద్మావతి రెడ్డి ల పెళ్లిరోజు సందర్భంగా మంగళవారం పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చప్పిడి సావిత్రి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్ర మంలో గడ్డం వెంకటమ్మ, పాశం కోటమ్మ, జక్కుల సుజాత, లక్ష్మీ ్మ ఒర్సు, చిట్టి పాక విజయ, ఫణిందర్, ఓర్స్ కుమారి, పటాన్ ఆశ

## వేడుకగా సన్నబియ్యం పంపిణీ

*హుజూర్నగర్ రూరల్,ఏప్రియల్ 1,(ప్రభాతవార్త:*



మండలంలోని అన్ని గ్రామాల్లో తెల్లరేషన్ కార్డుదారులకు తెలంగాణా ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన సన్నబియ్యం పంపిణీ ని వేడుకగా ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు మంగళవారం ప్రారంభించారు . బూరుగడ్డ మాచవరంలో బ్లాక్కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్కుమార్ దేశ్ముఖ్, మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, యరగాని భిక్షం, యరగాని గురవయ్య, డీలర్ రాగం లింగయ్య, లక్కవరంలో చవగాని సైదులుగౌడ్, మాజీసర్పంచ్ చామకూరి గురుపాదం, చామకూరి మధులు ప్రారంభించారు. మంత్రి నలమాద ఉత్తమ్కుమార్రెడ్డి ప్రజలకు ఉగాది కానుకగా సన్న బియ్యం పంపిణీ కి శ్రీకారం చుట్టారని తొలిసారి తెలంగాణలోనే ఇలాంటి పథకం ప్రారంభించడం గర్వకారణమని అన్నారు. కార్యక్రమంలో చిమటసైదులు, నరసింహారావు ,నాగరాజు , లింగయ్య ,శీలం ఆదెమ్మ ,నాగలింగం, వీరబాబు, రాములు ,గోపాలం ,కోటేశ్వరావు ,వెంకటనారాయణ గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామి కి ప్రత్యేక అర్చనలు

*హుజూర్నగర్రూరల్,ఏప్రియల్01,(ప్రభాతవార్త:*



మండలంలోని శ్రీఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాల స్వామి దివ్యక్షేత్రములో ని క్షేత్రపాలకుడు శ్రీఆంజనేయ స్వామి కి మంగళవారం పంచామృత అభిషేకము, అర్చకులు ఘనంగా నిర్వహించారు. 108 నాగవల్లీ దళాలతో సహస్రనామార్చన, గంధసింధూరము తో అలకరించి, పానకం, వడపప్పు, వివిధ రకాల ఫలములు, పులిహోర, వడమాలలతో ప్రసాదనివేదన గావించారు. అనంతరం భక్తులకు ప్రసాద వినిమయం చేశారు. కార్యక్రమంలో గోపగాని యాదగిరి, మాధవిలత, మమునూరు వెంకటేశ్వర్లు , ఆలయచైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు, గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్కుమార్, వేముల నరసింహారావు, కోల కృష్ణప్ర సాద్, పెనుబల్లి హనుమంతరావు, మేరిగ కవిత, ఈవో ఎంపీ లక్ష్మణరావు, ఆలయఅర్చకులు ముదుంబై వారీష్ కు మా రా చార్యులు, శ్రీనివా సరావు, ప్రదీప్, సంతోష్, వీరస్వామి. కుమార్, ముదుంబై లక్ష్మి, అరుణమ్మ, అనన్య, పల్లవి, చరణ్య, లక్ష్మీనరసమ్మ, ఆలయసిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా గిరిజనులకు అవకాశం కల్పించడం హర్షనీయం

### ఎమ్మెల్సీ శంకర్‌నాయక్

*మిర్యాలగూడ, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త*

రాష్ట్ర చరిత్రలో ఒక గిరిజనుడికి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించడం ఎంతో గొప్ప విషయమనిఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన కేతావత్ శంకర్‌నాయక్ అన్నారు. మంగళవారంమిర్యాలగూడ మండలం జంకుతండాలో నూతన ఎమ్మెల్సీగా ఎన్నికైన శంకర్‌నాయక్‌ను బంజారా ఉద్యోగుల సంఘం అధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతోఘనంగా సన్మానించారు.అనంతరం అయన మాట్లాడుతూ సామాన్య కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు.ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ దశరథనాయక్, ఉద్యోగుల సంఘం నాయకులు గోవర్ధన్, దేవూజ, తిరుపతినాయక్‌లు మాట్లాడుతూరానున్న రోజుల్లో శంకర్‌నాయక్ మరిని ఉన్నత పదవులు పొందాలని, రాష్ట్రమంత్రి వర్గంలో గిరిజనులకు అవకాశం కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగుల



సంఘం నాయకులు గణేష్, మక్లానాయక్, శంకర్‌నాయక్, మంగ్యానాయక్, మోతీలాల్, నెహ్రూ,పకీర, నగేష్, అఖిల్, నరేందర్, తులసీరాం, లచ్చిరాం, నగేష్ పవన్, చిన్న, మహేందర్, హుస్సేన్, రాంబాబు తది తరులుపాల్గొన్నారు.

## ఈనెల 14 లోగా దరఖాస్తు చేసుకోండి.

*త్రిపురారం.(ప్రభాతవార్త:*



విద్యావంతులైన నిరుద్యోగ యువత స్వయం ఉపాధి కొరకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి ఈనెల 14లోగా అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి తెలిపారు. మంగళవారం స్థానికంగా ఆమె ఈమెరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ గత నెల 15న రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం 2025 పథకానికి వ్యవసాయేతర రంగాలకు 21 నుండి 55 సంవత్సరాల వయసున్న ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, ఈ బి సి,ఈ డబ్ల్యూ ఎస్ కేటగిరీలకు చెంది న యువతీ, యువకులు నిర్ణి త సమయంలో అంతర్జాలంలో దరఖాస్తు చేసుకొని, అంతర్జాలం దరఖాస్తు తో పాటు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు జత చేసి నిర్ణి త సమయంలో సమర్పించాలన్నారు.వ్యవసాయ సంబంధిత పథకాలకు 21 నుండి 60 సంవత్సరాల వయసున్న వారు వ్యవసాయ వ్యవసాయ తరంగాలకు సంబంధించిన పథకాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు తో పాటు ఆధార్ కార్డ్, రేషన్ కార్డు / ఆ దాయ, కుల ధ్రువీ కర ణపత్రంలతో పాటు రవాణా రంగానికి సంబంధించిన పథకాల కొరకు శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ పథకాల కొరకు పట్టాదారు పాసుపుస్తకం, వికలాంగుల కొరకు సదరం సర్టిఫికెట్ తదితరుమలను సమర్పించాలన్నారు. అర్హులైన నిరుద్యోగ యువత యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించినఎమ్మెల్యే మందుల సామెల్

*మోత్కూర్ ఏప్రిల్ 1 (ప్రభాతవార్త*



మోత్కూర్ మండలం దత్తప్ప గూడెం గ్రామంలో సోమవారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, రేషన్ షాప్ నెంబర్ 6 లో సన్నబియ్యాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ మండల కార్యదర్శి బాలరాజ్ గౌడ్, పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదాలను ఆపే వారే లేరా


*వేములపల్లి, ఏప్రిల్ 1(ప్రభాతవార్త:*




మండలం కేంద్రంలో నిత్యం జరిగే రోడ్డు ప్రమాదాలను నివారించే వారే లేరా ? అని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి జిల్లా యాదగిరి అన్నారు, మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో అనునిత్యం జరిగే రోడ్డు ప్రమాదాలకు కారకులు ఎవరని ప్రశ్నించారు, ఒక రెండు నెలల్లో ఓ 10 రోడ్డు ప్రమాదాలు జరగడానికి సర్వీసు రోడ్డు లేకపోవడమే ప్రధాన కారణమని అన్నారు, ఈ ప్రమాదాలను నివారించాలంటే సర్వీసు రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని లేనియెడల అధికారుల సమక్షంలోనే రోడ్డు నిర్బంధం చేసి సిపిఐ పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతుందని దానికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మాతంగి సత్యం మల్లయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## రుద్రవెల్లి జూలూరు మూసి బ్రిడ్జి పనులను వెంటనే పూర్తి చేయాలి

*బీబీనగర్, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త*



:రుద్రవెల్లి జూలూరు మధ్యన మూసి పై అర్ధాంతరంగా ఆగిపోయిన బ్రిడ్జి పనులను వెంటనే పూర్తి చేయాలని అదేవిధంగా జాతీయ రహదారిపై బీబీనగర్ లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి, గూడూరులో అండర్ పాస్ నిర్మించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి బీబీనగర్ మండలంలో పెండింగ్ లో ఉన్న సమస్యలు, తక్షణ సమస్యలు పరిష్కరించాలని 27 డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని సిపిఎం ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఓవల్ దాస్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ వార్త

## అర్హులైన నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలి

### -మిర్యాలగూడ ఎంపిడిఓ శేషగిరిశర్మ

*మిర్యాలగూడ, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త*



గత నెల 15న రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్‌యువ వికాసం 2025 పథకానికి వ్యవసాయేతర రంగాలకు 21 నుండి55 సంవత్సరాల వయసున్న ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ, ఈబిసి, ఈడబ్ల్యూఎస్ కేటగిరిలకు చెందిన యువతీయువకులు నిర్ణత సమయంలో దరఖాస్తులు చేసుకోవాలని మిర్యాలగూడ ఎంపిడిఓ శేషగిరిశర్మ తెలిపారు.మంగళవారం స్థానికంగా అయన మాట్లాడుతూ విద్యావంతులైన నిరుద్యోగ యువత స్వయం ఉపాధి కొరకు ప్రభుత్వంప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి ఈనెల 14లోగా అర్హులైన వారందరూ దరఖాస్తులు చేసుకోవాలన్నారు. వ్యవసాయ సంబంధిత పథకాలకు 21 నుండి 60 సంవత్సరాల వయస్సు వారు వ్యవసాయ ాంగాలకు సంబంధించినపథకాలకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దరఖాస్తుతో పాటు అధార్‌కార్డు, రేషన్‌కార్డు, అదాయ, కలధృవీకరణపత్రాలతోపాటు రవాణా రంగానికి సంబంధించిన పథకాల కొరకు శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ పథకాలకొరకు పట్టాదారు పాస్‌పుస్తకం, వికలాంగుల కొరకు సదరు సర్టిఫికెట్ తదితరములను సమర్పించాలన్నారు. అర్హులైన నిరుద్యోగయువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పట్టుదల క్రమశిక్షణతో పనిచేసినప్పుడే ప్రత్యేక గుర్తింపు

### -మిర్యాలగూడ రూరల్ సిఐ పిఎన్‌డి ప్రసాద్

*మిర్యాలగూడ, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త*



పట్టుదల క్రమశిక్షణతో పనిచేసినప్పుడే ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని మిర్యాలగూడ రూరల్ సిఐ పిఎన్‌డి ప్రసాద్ అన్నారు.మంగళవారం బదిలీపై సూర్యాపేట జిల్లాకు వెళ్తున్న మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ గౌరీ శంకర్‌ను పూలమాలలు, శాలువాలతోఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి బదిలీలు సహజమని, ఉద్యోగులు నిజాయితీతో పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. మిర్యాలగూడ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో గౌరీ శంకర్ అందించిన సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్-2 ఎస్ఐ సైదులు, హెడ్‌కానిస్టేబుల్ జానకీరాములు, కానిస్టేబుళ్లు రైటర్ సైదానాయక్, అరుణ, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో..అగ్ని ప్రమాదం

*మిర్యాలగూడ, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణం మున్సిపల్ కార్యాలయ సమీపంలో లక్ష్మీఫ్యాషన్‌బోటిక్ షాపులో మంగళవారం విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తోఅగ్ని ప్రమాదం జరిగిందని నిర్వాహకులు పొలిశెట్టి సక్కుబాయి తెలిపారు. షాపు లోపలి నుండిపొగలు రావడంతో వెంటనే షట్టర్లు తీసి విద్యుత్ సరఫరా తొలగించి, నీళ్లు చల్లి మంటలను అర్పివేసినట్లు తెలిపారు. షాపులో మగ్గం వేసేందుకు ఉన్న చీరెలు, బ్లౌజులు, ఇతర దస్తులు, జిరాక్స్ మిషన్, లామినేషన్ మిషన్లు కాలిపోయాయి సుమారు 7లక్షల మేర అస్తినష్టం జరిగిందని తెలిపారు. అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించగా వారు వచ్చే లోపే మంటలను అర్పివేసినట్లు తెలిపారు.

# నేరేడుచర్లలో అట్టహాసంగా సన్న బియ్యం పంపిణీ

*నేరేడుచర్ల ఏప్రిల్ 1 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్న బియ్యం పథకాన్ని మంగళవారం నేరేడుచర్ల పట్టణము మండలంలో అట్టహాసంగా ప్రారంభించి పంపిణీ చేశారు, మార్చి 30 ఉగాది పర్వదినం రోజు హుజూర్ నగర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తదితర మంత్రులతో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించగా, నేడు నేరేడుచర్ల పట్టణంలోని 7 చౌక ధరల దుకాణంలో, మండలంలోని, 19 చౌక ధరల దుకాణంలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు, ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ ప్రతి నిరుపేద శ్రీమంతుల వలె కడుపునిండా



సన్న బియ్యంతో భోజనం చేయాలని లక్ష ్యంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని ఈ పథకాన్ని రేషన్ కార్డు లబ్ధిదారులందరూ ఉపయోగించుకోవాలని కోరారు, ఆయా కార్యక్రమాల్లో తహసిల్దార్ సురభి సైదులు, మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి, మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి, నూకల సందీప్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మాజీ వైస్ చైర్మన్ అలక సరిత సైదిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు రాణపంగ నాగయ్య, నూకల సుగుణమ్మ, షేక్ బాషా, తాళ్లూరి సాయి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, డైరెక్టర్ మచ్చ శీను, సోమప్ప ఆలయ కమిటీ చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు కత్తి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్వాయి కృష్ణమూర్తి, పాండు నాయక్, గజ్జల కోటేశ్వరరావు, గంట సైదులు, రామకృష్ణ, గొప్పగాని మారయ్య గౌడ్, ఇస్తియాక్, ఖలీం, వీరబాబు, ఉదయ్, సికిందర్ గౌడ్, రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు

# మేడారంలో వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు ప్రారంభం

*నేరేడుచర్ల ఏప్రిల్ 1 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం మేడారం గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారామ చంద్ర స్వామి దేవాలయంలో మంగళవారం వేదమంత్రాలతో భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ సిద్ధంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలను ప్రారంభించారు, గత ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖ నుండి 40 లక్షల రూపాయలు మంజూరు చేయగా, వీటితోపాటు దాతల సహకారంతో సుమారు కోటి రూపాయలతో నిర్మించిన ఆలయంలో నేటి నుండి మూడు రోజులపాటు నిర్వహించే ప్రతిష్ట మహోత్సవాల లో భాగంగా మొదటి రోజు నేడు వేద పండితులు ఇరువంటి నరేంద్ర శర్మ, రేవురి శివకుమార్ శర్మ, ఇరువంటి వెంకట రమణ శర్మ, సత్యనారాయణ శర్మ, జున్నాబట్ల కిషోర్ శర్మల



ఆధ్వర్యంలో విఘ్నేశ్వర పూజ, పుణ్యాహ వచనము, గోపూజ, రక్షాబంధనము, దీక్ష ధారణ, పంచాంగవ్యప్రాసన, అగ్ని మదన, అగ్ని ప్రతిష్ట, వాస్తు పూజ, వాస్తు హోమము, పర్యగ్నికరణ, సర్వతోభద్ర మండపారాధనలు, హోమములు, చతుర్వేద పారాయణాలు, విగ్రహాల ఊరేగింపు, మూలమంత్రాను ష్టానములు, మృత్యుగ్రహణ, అంకు రారోపణ, నీరాజన మంత్రపుష్పము, తీర్థ ప్రసాద వినియోగాలు నిర్వహించారు, ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పొనుగోటి భుజంగరావు, కార్యదర్శి అరిబండి శ్రీరామయ్య, కోశాధికారి కట్ట శ్రీనివాసరావు, కట్ట రామారావు, కట్ట కృష్ణారావు, అరి బండి చిన్న సీతయ్య, అరి బండి భూషయ్య, పారేపల్లి సత్యనారాయణ, దొంగరి వెంకటేశ్వర్లు, నాగులపాటి శ్రీనివాస్, నల్లమల్ల శ్రీనివాస్, కట్ట ప్రసాద్, కట్టపరమయ్య, కట్ట మధు, నల్లమల రాకేష్, కట్ట చిన్న సీతయ్య, మామిడి నరసయ్య, సాంబయ్య, యర్ర మాద సాగర్, కటికల శీను, అరిబండి సురేష్, యర్ర మాదగిరి, రాచకొండ శ్రీనివాసరావు, అప్పారావు, మామిడి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

# భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక

*హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 1, ప్రభాత వార్త :*

సిఐటియు అనుబంధ శిల్పకళా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో అధ్యక్షులు శీలం వేణు అధ్యక్షతన సంఘం 13 వ మహాసభ నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను పాల్గొని మాట్లాడుతూ నిర్మాణ రంగ కార్మికులకు పని భద్రత కల్పించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మిక చట్టం 1996 ను పకడ్బం దీగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్మిక వెల్ఫే ర్ బోర్డులో 2017 నుండి సంక్షేమ పథకాల పెంపు ప్రభుత్వాలు మరిచాయని ప్రస్తుతం ఇస్తున్న ప్రమాద బీమా 10 లక్షల కు పెంచాలని




కోరారు. సహజ మరణానికి 5 లక్షల రూపాయలు, ప్రసూతి పెళ్లి దహన సంస్కారాలకు లక్ష కు పెంచాలని, 50 సంవత్సరాలు దాటిన ప్రతి కార్మికునికి 5000 రూపాయలు పెన్షన్ మంజూరు చేయాలని అన్నారు. కార్మిక అడ్డాలో ప్రభుత్వం షెడ్లను ఏర్పాటు చేసి మరుగుదొడ్లు, త్రాగు నీరు తో పాటు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. అనంతరం నూతన కమిటీ గౌరవాధ్యక్షులు తమ్మిశెట్టి రాములు అధ్యక్షునిగా యల్కా సోమయ్య గౌడ్ ప్రధాన కార్యదర్శిగా కొమర రాజు, ఉపాధ్యక్షులు పల్లపు రామకృష్ణ, కోశాధి కారి కంచుపాటి రాంబాబు సహా య కార్యదర్శి గా ఉప్పతల నరేష్, సలహాదారులుగా శీలం వేణు, చల్లా జయకృష్ణ, ఉపతల వెంకన్న తో పాటు మరో 9 మంది కమిటీ సభ్యులతో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కర్నే నాగయ్య, నకిరికంటి అంజయ్య, కూరాకుల వీర నాగేశ్వరరావు, కల కొండ వీరస్వామి, పిహెల్ రాకేష్, పెండెం నరేష్ బుద్ధి నరసింహారావు, కస్తాల శాంతయ్య, వేముల నాగమ్మ, ములకలపల్లి పద్మ, రాములు, సైదు లు, వెంకటేశ్వర్లు శేఖర్, సోమేష్, నరసింహారావు రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ కళ్యాణానికి గోటి తలంబ్రాలు

*గరిడేపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :*

ఏప్రిల్ 6 తేదీన జరగబోయే శ్రీ సీతారాముల కళ్యాణానికి గోటి తలంబ్రాలు సమర్పిస్తే పుణ్యఫలం దక్కుతుందని మాజీ జెడ్పిటిసి, రామాలయం చైర్మన్ పెండెం శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండల కేంద్రమైన గరిడేపల్లి లో కోదండ రామాలయంలో గోటి తలంబ్రాలు ఒలిచే కార్యక్రమంలో మంగళవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల ఆరవ తేదీన గరిడేపల్లి రామాలయంలో సీతారామ స్వామివారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. గత 15 రోజులుగా రామాలయాల్లో మహిళలు వరి ధాన్యాన్ని గోటితో ఒలిచి సహజ సిద్ధంగా తలంబ్రాలను చేస్తూ స్వామివారి సేవలో తరిస్తున్నారని తెలిపారు. జగత్ కల్యాణంలో అతి పవిత్రంగా భావించి గోటి తలంబ్రాలను తమ పంట పొలాల్లో పండించిన వరి ధాన్యాన్ని



గోటితో ఒలిచి గోటి తలంబ్రాలను సీతారామ కళ్యాణానికి సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాగిరెడ్డి లీల, బండ మంగమ్మ, బొంత నాగమ్మ, ధనమ్మ, సాయమ్మ, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

## ఉత్తమ్ అందించిన అద్భుత ఉగాది కానుక సన్నబియ్యం



*పాలకవీడుఏప్రిల్1ప్రభాతవార్త*

అట్టడుగు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబాని కి రాష్ట్రపౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాదఉత్తమ్ కుమార్ రెడ్డి అద్భుత ఉగాది కానుక సన్న బియ్యం పంపిణీ కి శ్రీకారం చుట్టారని పాలక వీడు మాజీ జెడ్పిటిసి మాలోత్ బుజ్జి మోతిలాల్ నాయక్ అన్నారు. మంగళవారం పాలకవీడు మండలం బెట్టెతండా గ్రామపంచాయతీ పరిధిలోని పాడ్యా తండాలో ప్రభుత్వ చౌక ధరల దుకాణంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతుదేశంలో ఎక్కడా లేనివిధంగా ఉన్నత వర్గాలకు సమానంగా నిరుపేదల కడుపు నింపేందుకు ఒక్కో వ్యక్తికి 6 కేజీల చొప్పున ఉచితంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఈ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ఉత్తమ్ కలల పథకం అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు బాలాజీ, నాగ్య, రేషన్ డీలర్ లాలు , గ్రామస్తులు రత్న నాయక్, జగరాం, నాగు మంగ్య, రవి తదితరులు పాల్గొన్నారు. గుండ్లపాడులో.........ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పథకాన్ని మంగళవారం పాలక వీడు మండల పరిధిలోని గుండ్లపహాడ్ లో మాజీ ఎంపీపీ భూక్య గోపాల్ మాజీ జెడ్పిటిసి మాలోత్ బుజ్జి మోతిలాల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు లు ప్రారంభించారు.

## గ్రూప్I లో యరగాని నవీన్ గౌడ్ ప్రతిభ

### 210 వ ర్యాంకు పొంది ఉద్యోగానికి ఎంపిక

*హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :*



తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇటీవల ప్రకటించిన గ్రూప్ వన్ ఫలితాల్లో హుజూర్ నగర్ పట్టణానికి చెందిన యర గాని నవీన్ గౌడ్ 472 మార్కు లతో 210 వ జనరల్ ర్యాంక్ సాధించి, ప్రతిభ చూపాడు. పట్టణానికి చెందిన ఎరగాని నవీన్ గౌడ్ చిన్నప్పటి నుంచి చదువుల్లో చురుకుగా కష్టపడి చదివి గ్రూప్ వన్ లో ఉద్యోగం సాధించడం పట్ల తల్లి దండ్రులు హుజూర్ నగర్ మాజీ మున్సి పల్ కౌన్సిలర్ యరగాని గురవయ్య, జయలక్షి ్మ తో పాటు మాజీ కౌన్సిలర్ మిత్రులు డిసిసి మాజీ ఉపాధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ డిసిసి మాజీ కార్యదర్శి ఐల వెంక న్న గౌడ్ లు హర్షం వ్యక్తం చేశారు గ్రూప్ వన్ లో మంచి ర్యాంక్ సాధించిన నవీన్ ఒకటి నుంచి ఏడవ తరగతి వరకు హుజూర్ నగర్ పట్టణంలో, 8 నుంచి 10 వరకు నాగార్జునసాగర్ గురుకు ల పాఠ శాలలో, ఇంటర్ శ్రీ చైతన్య విజయవాడలో, ఐఐటి ముంబై లో విద్యనభ్యసించాడు. మొదటిసారి గ్రూప్1 లో మంచి ర్యాంకు పొంది ఉద్యోగం సాధిం చడం పట్ల బంధు మిత్రులు, పట్టణ ప్రముఖులు నవీన్ కు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో నవీన్ ఉన్నత చదువులతో మంచి ఉన్నత శిఖ రాలకు చేరుకోవాలని గురవయ్య మిత్రులు, వారి కుటుంబ సభ్య లు ఆకాంక్షి ంచారు

# హరే రామ నామ భజన

*రాజాపేట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త*

ఆధ్యాత్మిక కేంద్రంగా వెలుగొందుతున్న, ఆదర్శంగా ఉన్న శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో భక్తి కార్యక్రమాలు కొనసాగుతూనే ఉన్నాయి. సోమవారం మర్కుకు ఆశ్రమం ఆధ్వర్యంలో హరే రామ నామ జప యజ్ఞం నిర్వహించారు. అదరాసుపల్లి శ్రీధర శర్మ ఆధ్వర్యంలో నంగునూరు రాజు పర్యవేక్షణలోఈ భజన కార్యక్రమంలో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం మఠం వంశపారంపర్య అర్చక స్వాములు రామేశ్వర్ దాస్ మహంత్, బల్ల దామోదర్,నంగునూరు రాజు ,నాళ్ల శేఖర్, బీర్రు శ్రీనివాసులు, బుడమ సత్యనారాయణ, కోనూరు బిక్షపతి, తదితరులున్నారు.

## ప్రథమ స్థానంలో నిలుపనున్న ఎస్సార్ కళాశాల ఎన్.ఎస్. ఎస్. విద్యార్థుల సేవలు

*రాజాపేట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త*

ఎస్సార్ కాలేజీ ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవలు మొదటి స్థానంలో నిలవనున్నాయని విశ్వవిద్యాలయం రాష్ట్ర కోఆర్డినేటర్, డిప్యూటీ కోఆర్డినేటర్లు ప్రశంసించారు. ఆలేరు ఎస్. ఆర్. జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం మంగళవారం ఏడవ రోజు రఘునాథపురం గ్రామంలో వివిధ కార్యక్రమాలు యోజన చేయడం జరిగింది. అందులో భాగంగా మొదట చెట్లు నాటడం, ప్రయాణికుల ప్రాంగణానికి సున్నం వేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్ఎస్ డిప్యూటీ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ డాక్టర్. నరసింహ గౌడ్ మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం కోఆర్డినేటర్ పశువుల డాక్టర్. మద్దిలేటి



పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకి సర్టిఫికెట్ పంపిణీ చేసి నరసింహ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సేవా భావం అలవాటు చేసుకోవాలని, గ్రామీణ ప్రాంతాన్ని అధ్యయనం చేయాలని, చదువును ఎట్టి పరిస్థితుల్లో ఆపకుండా కనీసం యూనివర్సిటీ స్థాయికి ఎదగాలని విద్యార్థులకు మార్గదర్శనం చేయడం జరిగింది. డాక్టర్ మద్దిలేటి మాట్లాడుతూ ఎస్సార్ కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో ఎప్పుడైనా మంచి కార్యక్రమాలు చేపడతారని, జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ యూనివర్సిటీ స్థాయిలో మొదటి స్థానం దక్కించుకుంటుందన్నారు. విద్యార్థులతో పాటు స్వయంగా వారు చెట్లు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ కళాశాల యాజమాన్యం ఇద్దరినీ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కమటం రమేష్ ప్రోగ్రాం ఆఫీసర్ సింగం అనిల్ కుమార్ పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా శిబిరాలు కొనసాగిస్తున్న ప్రిన్సిపాల్ కంటం రమేష్ ను ప్రత్యేకంగా అభినందించారు.

## బీఆర్ఎస్ పార్టీ నాయకుల పాదయాత్ర విజయవంతం చేయాలి

*మోటకొండూర్ ఏప్రిల్ 1 ప్రభాతవార్త*

బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట నుండి కెసిఆర్ ఎర్రవేల్లి నివాసం వరకు పాదయాత్ర దిగ్విజయం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొట్ల యాదయ్య, మండల యూత్ అధ్యక్షులు బీస కృష్ణంరాజు అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బుధవారం దర్శించుకుని మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఉదయం పాదయాత్ర ప్రారంభిస్తారని



తెలిపారు ఆలేరు నియోజకవర్గ ప్రాంత పలు సమస్యల పై ముఖ్యంగా రైతుల సమస్యలపై మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కు వివరించేందుకు ఆలేరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువకులు, రైతులు కార్యకర్తలు అందరూ ఈ పాదయాత్రలో పాల్గొని దిగ్విజయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల సెక్రెటరీ జనరల్ ఎర్ర మల్లేష్, జనరల్ సెక్రెటరీ ఎగ్గిడి కృష్ణ ,గ్రామశాఖ అధ్యక్షులు భూ భూమండ్ల సుధీర్, మాజీ ఉపసర్పంచ్ బొట్ల నరసింహ, ఆలేరు నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు బొట్ల శీను, అంబాల హరీష్,బొట్ల పాండు, జివిలికపల్లి వెంకటేష్ ,గ్రామశాఖ ఉపాధ్యక్షులు నక్కీర్త ఉప్పలయ్య, సోషల్ మీడియా కన్వీనర్ గంధమల్ల మధు,మండల నాయకులు భూమండ్ల యాదయ్య బొట్ల ప్రశాంత్ ,వంగపల్లి సురేష్ ,బొట్ల నరేష్, వంగపల్లి నరేష్ రామిడి విఠల్ రెడ్డి నాయకులు కార్యకర్తలు

## యువతి యువకులు డ్రగ్స్ కు బానిసలు కావద్దు



*ఆలేరు ఏప్రిల్ 1 ప్రభాతవార్త*

యువతి యువకులు డ్రగ్స్ కు బానిసలు కావద్దని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జే జయరాం అన్నారు మంగళవారం ఆలేరు పట్టణం కేంద్రంలోని డిగ్రీ కళాశాలలో తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో రూపొందించిన పోస్టర్ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ యాంటి నార్కోటిక్స్ బ్యూరో రూపొందించిన వివిధ కార్యక్రమాలను విద్యార్థులకు తెలియచేసి షెడ్యూల్ ప్రకారం వాటిని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో యాంటి డ్రగ్స్ కో ఆర్డినేటర్ డాక్టర్ కందుకూరి వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ మల్లేశం, డాక్టర్ సి హెచ్ జానయ్య, డాక్టర్ బి.రవిందర్,శ్రీమతి ఎస్.నాగమణి, డాక్టర్ జ్యోతి,డాక్టర్ జె.భారతి ఎమ్. విద్యాసాగర్,డాక్టర్ ఎన్.ముత్యాలు,పి. సహజ,జి.నర్సయ్య.ఎం.బాలరాజు మరియు విదార్ధులు ఇందు,ఉష .అపూర్వ.చైతన్య ,రాజు తదితరులు పాల్గొన్నారు.

## పండుగల సన్న బియ్యం పంపిణీ

*మఠంపల్లి. ఏప్రిల్ 1 ప్రభాతవార్త.*



సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం మండల వ్యాప్తంగా రేషన్ దుకాణాలలో లబ్ధిదారులకు పండుగ వాతావరణం లో పంపిణీ చేశారు. తుంగం వెంకటయ్య వార్డు వద్ద కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. నాయకులు ఆదురి కిషోర్ రెడ్డి వల్లపు దాసు మహేష్ మల్లికంటి బుచ్చయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజల అభ్యున్నతి కోసం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని సన్నబియ్యం ద్వారా పేద ప్రజలకు ఆహార భద్రత కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కర్నే వెంకటేశ్వర్లు మల్లె బోయిన గోపయ్య ఆంతోన్ రెడ్డి లూర్దుమ్మ రెడ్డి దైద రాయలు జయభారత్ రెడ్డి పాశం వీరబాబు వల్లబ్దాసు రామంజి వల్లబ్దాసు జోష్ పాల్గొన్నారు

## సంక్షేమ బోర్డు పరిరక్షణే ధ్యేయం




*గరిడేపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :*

సంక్షేమ బోర్డు పరిరక్షణే ధ్యేయంగా ఏఐటియుసి పనిచేస్తుందని సంఘం రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు తెలిపారు. మండల కేంద్రమైన గరిడేపల్లి లో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆరవ మహాసభ మంగళవారం దిడ్డి సత్యనారాయణ భవన్ ఏఐటీయూసీ కార్యాలయంలో జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నిర్మాణ రంగంలో కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాల నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక చట్టాలను హక్కులను కాల రాస్తుందని ఆరోపించారు. పాలకులు కార్మికుల పనిగంటల విధానం పెంచుతూ కార్పొరేట్ శక్తులకు న్నమ్ము కాస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ బోర్డులో సభ్యులుగా చేరడానికి అనేక ఆంక్షలు పెడుతు కాలయాపన చేస్తూ కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక కార్మికుడు సంక్షేమ బోర్డులో చేరాలన్న రెన్యువల్ చేసుకోవాలన్న నెలల తరబడి కార్యాలయాల చుట్టూ ప్రదక్షి ణలు చేయాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. ఇలాంటి పరిస్థితులనుంచి బయటపడాలంటే పోరాటాలే శరణ్యమని ఆయన పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మికులకు ప్రమాద భీమా 10 లక్షలకు పెంచాలని, సహజ మరణానికి ఐదు లక్షలకు పెంచాలని, పెళ్లి కానుకగా 30 వేల నుంచి 50 వేలకు పెంచాలని, డెలివరీ కేసుకి 50 వేలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎడవెల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ మహాసభల కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి త్రిపురం సుధాకర్ రెడ్డి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జెట్టి ప్రసాద్, నాయకులు రమేష్, మస్తాన్, రవి పాల్గొన్నారు. మహాసభ అనంతరం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.




## ఎండిన పంటకు ఎకరానికి 25వేల రూపాయలు చెల్లించాలి



*రాజాపేట, ఏప్రిల్ 1, ప్రభాతవా ర్త*

పాలకులు మారినా రాజపేట మండలం రైతుల కష్టాలు మారడం లేదని ,కరువు పై నోరు మెదపకుండా పాలకులు తప్పించుకుంటున్నారని రైతు నోట్లో మట్టి కొడుతున్నారని సిపిఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం ఆరోపించారు. మంగళవారం మండలంలోని నెమల గ్రామంలో ఎండి పోయిన వరి పంటలను పరిశీలించారు. ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు అన్నారు. ఎండిన పంట వివరాలు సేకరించి పంట నష్ట పరిహారం ఎకరాకు రూ. 25,000 వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రతి రైతు కరువుకోరలో చిక్కుకొని అప్పుల పాలయ్యారని పరిహారం చెల్లించకుంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. తలాపున గోదావరి పారుతున్న రాజపేట మండలానికి నీళ్లు ఇవ్వకుండా నిరక్ష్యం చేస్తున్న పాలకులకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఏళ్ల తరబడి రాజపేట మండలం నిరక్ష్యాన్లికి గురవుతున్నదని కరువు మండలంగా ప్రకటించి ఇన్ పుట్ సబ్సిడీ అందించాలన్నారు. రైతులు నష్టపోతుంటే ఓదార్చే నాయకులు లేరని ఓట్ల కోసం రైతుల కావాలే కానీ రైతుకు కష్టం వస్తే ముందుకొచ్చే నాయకులు లేరన్నారు. ఓటు బ్యాంక్ రాజకీయాలతో కాలం గడుపుతున్న పాలకులు రైతు ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పండుగ పెద్దులు,కొత్త రాంరెడ్డి,నీల నర్సయ్య, పండుగ కిష్టయ్య, పొన్నం సిద్ధులు, జిడ్డిపెల్లి రాజిరెడ్డి, డొకెనా రవి, కల్లూరి నర్సిరెడ్డి పాల్గొన్నారు. ా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పార్టీ జెండాలు ధరించి ఎండిన వరి చేనులో నిరసన వ్యక్తం చేశారు.

## ముందస్తు అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

*తుర్కపల్లి, ఏప్రిల్ 1 ప్రభాత వార్త*



ముందస్తు అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ అన్నారు .సెంట్రల్ యూనివర్సిటీ భూముల రక్షణ కోసం మంగళవారం జరిగే ధర్నాకు వెళ్లకుండా ముందస్తు అరెస్టు చేసి సిపిఎం నాయకులను తుర్కపల్లి పోలీస్ స్టేషన్కు తరలించారు. విద్యార్థి సంఘ నాయకులు నిర్వహిస్తున్న పోరాటానికి ప్రజాస్వామిక వాదులు మద్దతు ఇచ్చి భావితరాల కోసం 400 యూనివర్సిటీ భూమిని రక్షించాలని డిమాండ్ చేశారు . అరెస్ట్ అయిన వారిలో కొక్కొండ లింగయ్య, తలారి మాతయ్య తూటి వెంకటేశం, గుండెబోయిన వెంకటేశం, కోట నాగరాజు, తదితరులు ఉన్నారు

## ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం

*తుర్కపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త*



తుర్కపల్లిలోని ప్రధాన చౌరస్తాలో బిజెవైఎం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు యాటపెంటయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ నియంతృత్వానికి పరాకాష్ట హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిసర ప్రాంతాల్లో వందలాది చెట్లను నరికి వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అన్యాయమని ప్రశ్నించేందుకు వెళ్లిన బీజేవైఎం రాష్ట్ర నాయకులు అరెస్టు చేయడం విడ్డూరమని అన్నారు .ఈ కార్యక్రమంలో కొక్కొండ లక్ష్మీనారాయణ ,వ డొంకెన రాజు గౌడ్, బిజెపి వై ఎమ్ జిల్లా కార్యదర్శి మేకల పాండు యాదవ్, మాలోతు రమేష్ నాయక్ ,గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు శంకర్ నాయక్, మండల ఉపాధ్యక్షులు బినారము కనకయ్య, మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షులు చాంద్ పాషా, పాముల రామచంద్రం, ఆకుల భాస్కర్, వక్డోతు రాము నాయక్, మోత్కుపల్లి బిక్షపతి, బినారము నరసింహులు, కందుకూరి వేణు, ఆకుల శ్రీనివాస్

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

తిరుమలగిరి ఏప్రిల్ 01 ప్రభాతవార్త

.తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామంలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుకున్న 20002001 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు 24 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళనం మంగళవారం నిర్వహించారు. ఈ కలయికతో ఒకరికి ఒకరు యోగక్షేమాలతో చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని చదువుకున్నటువంటి పాఠశాల ప్రాంగణంలో నాటి పూర్వపు గురువులను పిలుచుకొని ఘనంగా సన్మానించి ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తమతో చదువుకున్న పూర్వపు విద్యార్థి బీసు యాకన్న అకస్మాత్తుగా మరణించగా వారి కుటుంబానికి స్నేహితులు బీసు అనిత కుటుంబానికి 30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఉపాధ్యాయుల సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుకునూరి అశోక్ రెడ్డి. ఉపాధ్యాయులు రామలింగయ్య. శ్రీను. రవీందర్. శ్రీనివాస్.



పార్థసారథి. అనంత రెడ్డి. ఈశ్వరయ్య. పాపయ్య. సత్యనారాయణ రెడ్డి. బండి యాదగిరి ఆకుల రమేష్. పూర్వపు విద్యార్థులు. దూపటి వెంకన్న. మద్దెల యాదగిరి. ఏపూరి రమేష్. శంకరాచారి. మహేంద్ర చారి. మురళి కృష్ణ. సోమన్న.. పాలకుర్తి సవిత. జిలకర మల్లేశ్వరి. ఆకుల మంజుల. చేను స్వరూప. బ్రహ్మదేవర త్రివేణి. దుపటి ఇందిర. మద్దెల ఏకలక్ష్మి తదితరులు పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# పేదలకు నాణ్యమైన సన్న బియ్యం పంపిణీయే ప్రభుత్వ ధ్యేయం

### .తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్

నూతనకల్.. ఏప్రిల్ 01 ప్రభాత వార్త.

.ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేయడంతోపాటు పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడమే ధ్యేయంగా పనిచేస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అందరికీ ఆహార భద్రత కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ చౌక ధరల దుకాణం ( రేషన్ దుకాణం) 5 నందు సన్న బియ్యం పంపిణీ చేసి మాట్లాడారు. భారతదేశంలోనే 85 శాతం మంది పేదలకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మొదలుపెట్టిన రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. బడుగు, బలహీన వర్గాల, అణ గారిన, దళిత, గిరిజన, మైనారిటీ ప్రజలకు ఆహార భద్రత కల్పించడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. బిఆర్ఎస్ 10 సంవత్సరాల ప్రభుత్వ పాలనలో ఏ ఒక్కరోజు సన్నబియ్యం ప్రజలకు పంపిణీ చేసింది లేదని, ఇచ్చిన దొడ్డు బియ్యం కోళ్ల ఫారాలకు, బీర్ల తయారీకి కంపెనీకి వెళ్లిన పట్టించుకోలేదని, బియ్యం మార్పులకు ఎలాంటి ప్రయత్నాలు చేయలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా అధ్యయనం చేసిన అనంతరం దారిద్ర రేఖకు దిగున ఉన్న దిగువన ఉన్న ప్రతి పేదవానికి సన్న బియ్యం పంపిణీ చేయాలన్న విప్లవాత్మకమైన మార్పుకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. తెల్ల రేషన్ కార్డుల మంజూరి విషయంలో బిఆర్ఎస్ పాలకులు ఉదాసీనంగా వ్యవహరించారని విమర్శించారు. అది గమనించిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవాడికి తెల్ల రేషన్ కార్డు అందించాలని రేషన్ కార్డుల మంజూరుకి నిర్ణయం తీసుకుందన్నారు. త్వరలోనే అందరికీ రేషన్ కార్డుల మంజూరు జరుగుతుందని పేర్కొన్నారు. తుంగతుర్తి నియోజకవర్గ బిడ్డగా తుంగతుర్తి అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తానని తెలిపారు. మండల పరిధిలోని కొంతమంది రైతులకు పట్టా కాని భూములను త్వరలోనే పట్టాలు



చేయిస్తామని తెలిపారు. రైతులకు సాగునీరు అందించడానికి ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీరు అందే దిశగా ప్రయత్నాలు చేస్తానని, మండల పరిధిలోని గుండ్ల సింగారం బ్రిడ్జి నిర్మాణానికి త్వరలోనే పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, పిఎసిఎస్ చైర్పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు తొనుకునూరిసైదులు గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు కృష్ణ నాయక్, మాజీ ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి, నాయకులు బొడ్డుపల్లి అంజయ్య, జటంగి గణేష్ యాదవ్, భూరెడ్డి సంజీవరెడ్డి, చురకంటి చంద్రారెడ్డి, తుంగతుర్తి నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షులు పాల్వాయి నాగరాజు, మండల సేవల అధ్యక్షులు నెల్లుట్ల మహేష్, నకిరేకంటి వెంకన్న, సాబాది వాసు, బత్తిని వెంకటేష్, ఫజ్జుల్ల, దేవరకొండ సాయి, తహసిల్దార్ శ్రీనివాసరావు, రేషన్ డీలర్లు జహంగీర్, మారయ్య, శంకర్, మల్లేష్, రేషన్ కార్డుదారులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

## గుర్తు తెలియని వాహనం ఢీకొని మహిళ మృతి

మద్దిరాల/ ఏప్రిల్01ప్రభాతవార్త:



గుర్తుతెలియని వాహనం ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కుంటపల్లి గ్రామంలో మంగళవారం నాడు చోటుచేసుకుంది. గ్రామస్తులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాద్ జిల్లా దంతాలపల్లి మండలం పెద్దముప్పారం గ్రామానికి చెందిన అలువాల స్వరాజ్యం భర్త లేట్ వెంకటయ్య, వయసు: 58 సం,,లు అను ఆమె కుంటపల్లి గ్రామానికి మిరపకాయ వేరుటకు కులీకి వచ్చి తన తోటి కూలీలు ఆటోలో వస్తుండగా వారికోసం ఎదురుచూసి కూలీల ఆటో రాగానే మంగళవారం నాడు ఉదయం అందాజ 5:20 ని,,లకు కుంటపల్లి గ్రామ పంచాయతీ ముందు ఆగిఉన్న ఆటో దగ్గరకు వెళ్ళి ఆటో పక్కన నిలబడి తోటి కూలీలతో మాట్లాడుతుండగా మద్దిరాల వైపు నుండి ఒక గుర్తు తెలియని కారు వస్తు అట్టి కారు డ్రైవర్ కారును అతివేగంగా అజాగ్రత్తగా నడిపి అదుపు చేయలేక ఆటో పక్క నిలబడి ఉన్న అలువాల స్వరాజ్యంకు టక్కరివ్వగా ఆమెకు తలకు, కాళ్లకు బలమైన గాయాలు అయ్యి అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలుకు ఇద్దరు కూతుళ్ళు సంతానం, చిన్న కూతురు ధర్మరపు రేణుక ఫిర్యాది మేరకు ఎస్ ఐ వీరన్న కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పోస్టార్టం అనంతరం మృతదేహాను కుటుంబ సభ్యులకు అప్పగించనైనది.

## పేదల కడుపు నింపడమే ప్రభుత్వ లక్ష్యం

మద్దిరాల/ ఏప్రిల్ 01: ప్రభాతవార్త:



పేదల కడుపులు నిండడం కోసమే తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో ప్రభుత్వ చౌక ధరల దుకాణం లో రేషన్ కార్డుల లబ్దిదారులకు సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు .ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీలను ఒక్కొకటి నెరవేర్చుకుంటూ ముందుకు పోతుందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ తప్పక ఈ ప్రభుత్వం నెరవేర్చుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , వ్యవసాయ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, తహశీల్దార్ అమీన్ సింగ్, ఎంపీడీఓ సత్యనారాయణ రెడ్డి, ఎపీఓ గుండు వెంకన్న, మద్దిరాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కాల అవిలమల్లు, మద్దిరాల మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మర్ల క్రిష్ణమూర్తి , తాళ్లపల్లి సురేష్ గౌడ్, వల్లపు రమేష్, ఎల్లు అశోక్ రెడ్డి, చామకూరి శ్రీనివాస్, మద్దిరాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నలమాస ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సీనియర్ నాయకులు యువజన నాయకులు, అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆకలి తీర్చే సన్న బియ్యం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట

)సూర్యాపేట మండలంలోని యండ్లపల్లి గ్రామంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం పేదలకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబం కడుపునిండా భోజనం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిందని అన్నారు. దారి ద్ర్యరేఖకు దిగువనున్న కుటుంబాలకు సన్న బియ్యం అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికి ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా నేరవేరుస్తూనే గత ప్రభుత్వాలు చేయలేని ఒక చరిత్రాత్మకమైన పనిని కేవలం సంవత్సరంన్నర కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, ఉత్తమన్న చేసి చూపెట్టారని ఆయన స్పష్టం చేశారు. గతంలో రేషన్ బియ్యం పంపిణీలో మాఫియాలు ఉండేవని ఇప్పుడు



వాటిని శాశ్వతంగా నిర్మూలించామని తెలిపారు. గత పది సంవత్సరాలలో రేషన్ కార్డులు ఇవ్వలేదని, ఇపుడు రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు జారీ చేస్తుందని పేర్కొన్నారు. సందర్భంగా సన్న బియ్యం పంపిణీ పథకం ప్రజలకు కలిగించే ప్రయోజనాలను వివరించారు. పేద ప్రజలకు పోషకాలతో కూడిన నాణ్యమైన బియ్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వ చారిత్రక పథకాన్ని ప్రారంభించిందని అన్నారు. ఈ పథకం చారిత్రకమని, ఇది రాష్ట్రంలో ఆహార భద్రతను మరింత బలోపేతం చేస్తుందని తద్వారా పేదలకు సన్నబియ్యంతో కూడిన ఆహారం అందుతుందని పేర్కొన్నారు.

# గ్రామ పోలీస్ అధికారి వ్యవస్థను బలోపేతం చేయాలి

## క్షేత్రస్థాయిలో అన్ని అంశాలపై అవగాహన ఉండాలి

## రౌడీలు, కేడీలపై నిరంతర నిఘా ఉంచాలి

## జిల్లా ఎస్పీ నరసింహ

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)




సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ అదనపు ఎస్పి నాగేశ్వరరావు కలిసి జిల్లా పోలీసు అధికారులతో నెలవారీ పోలీసు అధికారుల సమీక్షా సమావేశం జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. జిల్లాలో పోలీసు ప్రజా భరోసా కార్యక్రమాన్ని ఎస్పీ ప్రారంభించారు. దీనిలో భాగంగా గ్రామ పోలీసు అధికారి వ్యవస్థను బలోపేతం చేసి పటిష్టంగా పని చేసేలా ప్రణాళిక చేయడం జరిగినది. స్టేషన్ పరిధిలో గుర్తించిన గ్రామాల్లో ప్రతి బుధవారం పోలీసు ప్రజా భరోసా కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామంలో సమస్యలు గుర్తించడం, చట్టాలపై, భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించడం, సమస్యలు సృష్టించే వ్యక్తులకు కౌన్సిలింగ్ ఇవ్వడం తద్వారా నేరాలను అదుపుచేయడం ఉద్దేశ్యం అని ఎస్పీ తెలిపారు.సమీక్ష లో భాగంగా నేరాల నమోదు, పెండింగ్ కేసులు, కోర్టు మానిటరింగ్ శిక్షలు అమలు, డయల్ 100 కాల్స్, సిటిజన్ ఫీడ్ బ్యాక్ క్యూ ఆర్ కోడ్ పని తీరు, ఫిర్యాదుల పై స్పందన, వాహనాల తనిఖీ, అనుమానిత వ్యక్తుల కదలికలు, రౌడీ షీటర్స్ పై నిఘా, రోడ్డు ప్రమాదాల నిర్మూలన, సైబర్ మోసాల్లో నగదు రిఫండ్, దొంగతనాల కేసుల్లో కేసుల డిటెక్షన్ మొదలగు అంశాలను సమీక్షి ంచారు. జిల్లాలో బుధవారం నుండి పోలీసు ప్రజా భరోసా కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలని, గ్రామ పోలీసు అధికారి వ్యవస్థను బలోపేతం చేసి ప్రతి గ్రామంలో విపిఒ ఫోన్ నంబర్ అందుబాటులో ఉంచాలి అని ఆదేశించారు. సిఐఆధ్వర్యంలో సర్కిల్ పరిధిలో గల సమస్యత్మ గ్రామాన్ని గుర్తించి ప్రతి బుధవారం ఒక గ్రామంలో పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం నిర్వహించా లని తద్వారా గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నాయి అనేది తెలుస్తుంది అన్నారు.ఏ చిన్న సంఘటనలు జరిగిన పోలీసులకు తెలుస్తుంది, గ్రామ ప్రజలతో కలిసిపోవడం వల్ల సమస్యలు సృష్టించే వారి గురించి తెలుస్తుంది. లోకల్ బాడి ఎన్నికలు వచ్చే నాటికి గ్రామాలు పోలీసు అధీనంలోకి వస్తాయి, ప్రశాంత గ్రామీణ వాతావరణం ఏర్పాటు చేయవచ్చు అన్నారు.పోలీస్ శాఖ అంటే ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే అత్యవసర శాఖ అని శాంతిభద్రత రక్షణ, పౌరులు భద్రత ముఖ్య విధి అన్నారు. ఫిర్యాదులపై వేగంగా స్పందిస్తూ బాధితులకు భరోసా కల్పించాలి, ప్రణాళిక ప్రకారం పని చేసి నాణ్యమైన దర్యాప్తు చేయాలి అన్నారు. వర్గ విభేదాలకు సంభందించి భవిష్యత్తులో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సమాచారం సేకరించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అన్నారు. పోలీసు స్టేషన్ నందు దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న కేసుల్లో నిపుణుల, అనుభవజ్ఞుల సలహాలు, అధికారుల సూచనలు తీసుకుని పరిష్కరించాలి. గ్రామాలు, కాలనీలు, పట్టణాలు ఇలా ఎక్కడైనా ఏ చిన్న సంఘటన జరిగినా పోలీసులకు సమాచారం వచ్చేలా వనరులు వృద్ధి చేసుకోవాలి, క్షేత్ర స్థాయిలో జరుగుతున్న ప్రతి అమశంపై సమాచారం, అవగాహన కలిగి ఉండాలని ఆన్నారు. డిఎస్పీ లు, సీఐ లు పోలీసు సిబ్బంది విధులపై, కేసుల దర్యాప్తు, స్టేషన్ నిర్వహణ పై నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. సివిల్ ఫిర్యాదుల్లో ఎవ్వరూ గొడవలు పెట్టుకోకుండా ఉండాలని ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ ఇచ్చి చట్టపరంగా పరిష్కరించుకోవాలి అని సూచించాలి అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా పని చేయాలి. రౌడీలు, కేడీలు, షీటర్స్ పై నిఘా ఉంచి వారి ప్రస్తుత జీవన విధానం ఎప్పటికప్పుడు నమోదు చేయాలి అన్నారు. మళ్ళీ మళ్ళీ నేరాలకు పాల్పడకుండా, సమస్యలు సృష్టించకుండా బైండోవర్ చేయాలి అన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. సైబర్ మోసాలపై, మహిళా భద్రతపై అవగాహన కల్పించాలి. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి నాగేశ్వరరావు, ఏ ఆర్అదనపు ఎస్పీ జనార్దన్ రెడ్డి, కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, డి సి ఆర్ బి డిఎస్పి మట్టయ్య, ఏ ఆర్ డి.ఎస్.పి నరసింహ చారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, సీఐ లు చరమంద రాజు, రజిత, శివ శంకర్, రాజశేఖర్, వీర రాఘవులు, రామకృష్ణా రెడ్డి, రఘువీర్ రెడ్డి, డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ హరిబాబు, సైబర్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, ఆర్ ఐ నారాయణ రాజు, ఎస్సై లు, సిబ్బంది ఉన్నారు.

# సిబ్బందికి రివార్డు అందించిన ఎస్పీ

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)



పేకాట ఆడుతున్న వారిని పట్టుకున్న కేసులో సిబ్బందికి జిల్లా ఎస్పీ నరసింహ నగదు రివార్డు బుధవారం అందజేశారు. 2023 సంవత్సరం నవంబర్ నెలలో కోదాడ పట్టణంలో ఒక ఇంట్లో పేకాట ఆడుతున్న విషయమై సమాచారం సేకరించి పేకాటరాయుళ్లను అరెస్ట్ చేసి 68 వేల రూపాయలు సీజ్ చేశారు. కేసులో నిందితులను కోర్టుకు పంపారు. సీజ్ చేసి కోర్టుకు పంపిన 68 వేల రూపాయల నగదు లో 34 వేల రూపాయలు పోలీసులకు రివార్డుగా ఇస్తూ కోర్టు ఉత్తర్వులు ఇచ్చినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసులో మంచిగా పనిచేసిన అప్పటి ఇన్స్పెక్టర్ రాము, ఎస్సై రామాంజనేయులు, కానిస్టేబుల్స్ ఆంజనేయులు సతీష్ వెంకటేశ్వర్లు, శ్రీనులకు రివార్డ్ అమౌంట్ అందజేశారు. సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# సన్న బియ్యం పేదలకు వరం

## కీసర సంతోష్ రెడ్డి

మోతె.. ఏప్రిల్ 1 ప్రభాతవార్త..



సన్న బియ్యం పేదలకు వరమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల వ్యాప్తంగా ఉన్న పలు గ్రామాలలో మండల అధికారులతో కలిసి సన్న బియ్యం, పంపిణీ నీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, ఈ అవకాశాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ శ్రీకాంత్, డీటి లావణ్య, ఆర్ ఐ రమేష్, రెవెన్యూ సిబ్బంది, ఆయా గ్రామాల డీలర్లు, ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 1000 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



రాష్ట్ర ప్రభుత్వం గా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పథకాన్ని జిల్లాలో మంగళవారం ఘనంగా ప్రారంభించారు.గత నెల 30న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హుజూర్నగర్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. మంగళవారం జిల్లా వ్యాప్తంగా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో స్థానిక శాసనసభ్యులు మందుల శామ్యూల్, కోదాడ నియోజకవర్గంలో జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ వి.రాజారావు. సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని పెన్పహాడ్ వద్ద సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి పథకాన్ని ప్రారంభించారు.సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 610 రేషన్ షాపులకు గాను మంగళవారం నాడు 585 రేషన్ షాపుల్లో 51,000 మంది రేషన్ కార్డు దారులకు1000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తొలిరోజు పంపిణీ చేశారని జిల్లా అధికారి డియస్ఒ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగాజిల్లా లోని మొత్తం రేషన్ షాప్స్ ల లో 610 రేషన్ దుకాణాలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం అనునిత్యం జరుగుతుందని తెలిపారు.జిల్లాలోని రేషన్ షాపుల పరిధిలో గల అంత్యోదయ, అన్నపూర్ణ, ఎఫ్ ఎస్ సి లబ్ధిదారులు కూడ ఈ పథకం ద్వారా జిల్లా ప్రజానీకానికి లబ్ధి చేకూరుతుందని డిఎస్ఓ రాజేశ్వరరావు అన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

వలిగొండ ఏప్రిల్ 1 ప్రభాతవార్త:



ఇటీవల కాలంలో పట్టణానికి చెందిన మహేశ్వరం శైలజ అనారోగ్యానికి గురి అయ్యి ఆసుపత్రిలో చికిత్స పొందగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 60,000 రూపాయల చెక్కును మంగళవారం కాంగ్రెస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో లబ్దిదారులికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు కంకల కిష్టయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ప్రవీణ్ నాయకులు పబ్బు సురేందర్,బత్తిని లింగయ్య, సహదేవ్, సత్యనారాయణ, శంకరయ్య,అయిటిపాముల రవీంద్ర,ఎమ్మె మల్లేశం, లింగస్వామి, నవీన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాచమల్ల తిరుపతి,పర్వతం నరసింహ,రెగు శ్రీనివాస్, ఉక్కుర్తి స్వామి, బుగ్గ ఉదయ్, సయ్యద్ బాబా, జుకంటి ముత్యాలు, మైసొల్లు యాదయ్య, గులాం సంధాని, బూడిద నరసింహ, దండు మల్లికార్జున్,ఎక్బాలదేవి శ్రీను, పల్లెర్ల రాజు తదితరులు పాల్గొన్నారు

# సన్న బియ్యం సక్రమంగా అందజేయాలి

మేళ్లచెరువు ఏప్రిల్ 1 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులో మంగళవారం తెల్ల రేషన్కార్డుదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేసే కార్యక్రమాని్న తహసిల్దార్ పోలేని జ్యోతి ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ సన్న బియ్యం సక్రమంగా రేషన్కార్డుదారులందరికీ అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్లు మహ్మద్ మోషన్ బాబా,హసావత్ సుశీల,మాజీ ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు,మాజీ వైస్ ఎంపిపి గాయం గోపిరెడ్డి,మాజీ జడ్పీటిసి చాగంరెడ్డి వద్మగోవిందరెడ్డితోపాటు రేషన్డీలర్లు, కార్డుదారులు పాల్గొన్నారు.



# గ్రూప్ -I లో 384వ ర్యాంక్ సాధించిన రాజశేఖరరెడ్డి

మేళ్లచెరువు ఏప్రిల్ 1 ప్రభాతవార్త



మండలకేంద్రమైన మేళ్లచెరువు గ్రామానికి చెందిన వట్టె రాజశేఖర్రెడ్డి గ్రూప్–1 ఫలితాల్లో 460 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 384వ ర్యాంక్ను సాధించారు. మేళ్లచెరువులో గల నవభారతి పాఠశాలలో 10వ తరగతి వరకు చదివిన రాజశేఖర్రెడ్డి అనంతరం బాసర ట్రిపుల్ ఐటిలో ఇంజనీరింగ్ పూర్తి చేశారు. చిన్నతనంలోనేతండ్రిని కోల్పోయిన రాజశేఖర్రెడ్డిని తల్లి కష్టపడి చదివించారు. గతంలో గ్రూప్–4 లో ఉద్యోగం సాధించి కోదాడ మున్సిపాలిటీలో వార్డు ఆఫీసర్గా పనిచేస్తున్న ఆయన ఇటీవల విడుదలైన గ్రూప్–2, గ్రూప్–3 ఫలితాల్లో కూడా మంచి ర్యాంక్ను సాధించాడు. నిరుపేద కుటుంబానికిచెందిన రాజశేఖర్రెడ్డి శ్రద్ధ, పట్టుదలతో గ్రూప్–1 లో మంచి ర్యాంక్ సాధించిన సందర్భంగా బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, పెద్దలు అభినందించి ఆశీర్వదించారు.

## అర్హులందరికీ రేషన్ కార్డులు అందించి సన్న బియ్యం పంపిణీ చేస్తాం

*అడ్డగూడూరు, ఏప్రిల్ 01 ప్రభాత వార్త:*

అర్హులందరికీ రేషన్‌కార్డులు అందించి సన్న బియ్యం పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని రేషన్ షాప్1లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ హయాంలో ఆహార భద్రత చట్టం ఏర్పడిందన్నారు. పేదలందరికీ పోషకాహారాన్ని సమృద్ధిగా అందించేందుకు ఈ పథకం సీఎం రేవంత్ రెడ్డి రూపొందించారని తెలిపారు. ప్రజలందరూ ప్రభుత్వానికి రుణపడి ఉండాలన్నారు. ఈ



కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ నిరంజన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సి రెడ్డి, ఎమ్మార్వో శేషగిరిరావు, ఆర్ఐ రాజేష్, మండల అధ్యక్షుడు జోజి, నాయకులు చిరంజీవి, విద్యాసాగర్, సత్యనారాయణ సైదులు, రేషన్ డీలర్లు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మల్కాపురంలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంప్ స్వాధీనం

*చౌటుప్పల్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలోని గ్రీన్ ఇండస్ట్రియల్ పార్కులో అక్రమంగా ఇసుకను డంప్ చేసిన వ్యక్తిపై పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. పెట్రోలింగ్ డ్యూటీలో ఉన్న పోలీసులు పార్కులో అక్రమంగా ఇసుకను డంప్ చేసిన విషయాన్ని గుర్తించి పూర్తి వివరాలు సేకరించారు. ఎదుల గణేష్ అనే ఇసుక వ్యాపారి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను తక్కువ ధరలకు కొనుగోలు చేసి పార్కులో అక్రమంగా డంప్ చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నాడు. పెట్రోలింగ్ పోలీసులు రమేష్, ఎ.నరేష్‌లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు



అక్రమంగా నిల్వ చేసిన సుమారు 30 మెట్రిక్ టన్నుల ఇసుకను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు అప్పగించగా ఎస్‌హెచ్‌ఓ మన్మదకుమార్ కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

# బియ్యం పంపిణీ ప్రజా పాలనకు నిదర్శనం

*ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)*

రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ కాంగ్రెస్ ప్రజా పాలనకు నిదర్శనమని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని 48 వ వార్డులో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. పేదల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజల అభిష్టానికి అనుగుణంగా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. గతంలో ఆహార భద్రత పథకాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోయే విధంగా పాలన సాగిస్తుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చొరవతో ప్రజలందరికీ సన్న బియ్యం చేరువయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ వెలుగు వెంకన్న, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఊర రామ్మూర్తి యాదవ్, వల్లాస్ దేవేందర్, అరవింద రెడ్డి ,



నేరెళ్ల మధు గౌడ్, సాజిద్ ఖాన్, ఉపేందర్, ఈర్ల వాసు, ఎస్కె మీరా, గోగుల సైదులు, భరత్ కోల వీరేందర్, సాయి ,రవి మహిళలు వార్డుప్రజలు పాల్గొన్నారు.

## పేదలకు నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేయడమే ఇందిరమ్మ రాజ్యం

*తిరుమలగిరి ఏప్రిల్ 01 ప్రభాత వార్త*

.తిరుమలగిరి మండల కేంద్రంలోని రేషన్ దుకాణాల్లో. ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేయడంతోపాటు పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడమే ధ్యేయంగా పనిచేస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు సన్న బియ్యం కార్యక్రమంలో భాగంగా మంగళవారం తిరుమలగిరి మండల కేంద్రంలోని ప్రభుత్వ చౌక ధరల దుకాణం రేషన్ దుకాణం 1నందు సన్న బియ్యం ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడారు.భారతదేశంలోనే ఎక్కువ శాతం మంది పేదలకు సన్నబియ్యం పంపిణీ చేయాలని ఉద్దేశంతో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్రము అని అన్నారు. బడుగు,బలహీన వర్గాల, అణగారిన,దళిత,గిరిజన, మైనారిటీ ప్రజలకు మూడు పూటలా అన్నం పెట్టడమే ప్రభుత్వ లక్ష్యామని ఆయన చెప్పారు ప్రతి పేదవాళ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా పనిచేస్తుందని అన్నారు.బిఆర్ఎస్ 10 సంవత్సరాల కాలంలో ప్రభుత్వ పాలనలో ఏ ఒక్కరోజు సన్నబియ్యం ప్రజలకు పంపిణీ చేసింది లేదని, ఇచ్చిన దొడ్డు బియ్యం కోళ్ల ఫారాలకు, బీర్ల తయారీకి కంపెనీకి వెళ్లిన పట్టించుకోలేదని, ఆయన చెప్పారు గతంలో పిడిఎస్ బియ్యం అక్రమాలకు గురి అవుతున్న ఈనాడు పట్టించుకోలేదని ఆయన తెలిపారు .కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా అధ్యయనం చేసిన అనంతరం దారిద్ర రేఖకు దిగువన ఉన్న ప్రతి పేదవానికి సన్న బియ్యం పంపిణీ చేయాలన్న విప్లవాత్మకమైన మార్పుకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రేషన్ కార్డుల మంజూరి విషయంలో బిఆర్ఎస్ పాలకులు ఉదాసీనంగా వ అది గమనించిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవాడికి తెల్ల రేషన్ కార్డు అందించాలని రేషన్ కార్డుల మంజూరుకి నిర్ణయం తీసుకుందన్నారు. త్వరలోనే అందరికీ రేషన్ కార్డుల మంజూరు జరుగుతుందని పేర్కొన్నారు.తుంగతుర్తి నియోజకవర్గ బిడ్డగా తుంగతుర్తి అభివృద్ధికి శ్రమిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో భాగంగా మహిళలకు అందించిన సన్న బియ్యాన్ని వండి స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు మరియు రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్ చెవిటి వెంకన్న యాదవ్ మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ చామంతి నరేష్ లకు వండి తెచ్చిన భోజనాన్ని రుచి చూపించారు. అనంతరం వారు సంతోషించారు . ఈ కార్యక్రమంలో డిసిసి మరియు రాష్ట్ర వ్యవసాయ శాఖ మెంబర్ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్ పిఎసిఎస్ చైర్మన్ పాలపు చంద్రశేఖర్ తాసిల్దార్ హరిప్రసాద్ మున్సిపల్ కమిషనర్ యాదగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి జనార్ధన్ మండల పార్టీ అధ్యక్షులు వై నరేష్ పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్ జమిలాల్ కందుకూరి లక్ష్మయ్య అంబేద్కర్ వంశీ గజ్జి లింగన్న కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ

*సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త*



తెల్లరేషన్ కార్డు కలిగిన కార్డు దారులకు సన్న బియ్యం ఇవ్వాలన్న లక్ష్యంతో సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ఆయన నారాయణపురంలో చౌటుప్పల్ ఆర్డిఓ వెల్మ శేఖర్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్నబియ్యంను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణ, డిటిసిఎస్ బాలమణి, కాంగ్రెస్ నాయకులు కరంటోతు శ్రీను నాయక్, మాజీ జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశంగౌడ్, వాంకుడోతు బుజ్జి నాయక్, మాజీ సర్పంచు దోనూరి జైపాల్‌రెడ్డి, జంగారెడ్డి, ఉప్పల లింగస్వామి, గుత్తా ప్రేమ్‌చందర్‌రెడ్డి, రమణారెడ్డి, గ్రామస్తులు తదితరులున్నారు.

## భూమిని వేలం వేయడాన్ని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలి

**సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్**

*తుంగతుర్తి. ఏప్రిల్ 1. ప్రభాతవార్త*



హైదరాబాదులోని సెంట్రల్ యూనివర్సిటీలోని 400 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం వేలం వేయడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ అన్నారు మంగళవారం మండల కేంద్రం లోని విఎన్ భవనంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సెంట్రల్ యూనివర్సిటీలోని 400 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం వేలం వేయాలని నిర్ణయించుకోవడం మంచి పద్ధతి కాదని ఇప్పటికే సిపిఎం పార్టీ పలు విధాలుగా నిరసన వ్యక్తం చేస్తుందని అన్నారు. అన్ని మండల కేంద్రాలలో సిపిఎం పార్టీ శ్రేణులను ముందస్తు అరెస్టు చేయడం జరిగిందని ఇది చట్ట వ్యతిరేకమని ప్రశ్నించే గొంతుకలను నివారించడం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నప్పుడు సిపిఎం పార్టీ వ్యతిరేకిస్తుందని అన్నారు. ఈరోజు సిపిఎం పార్టీ నాయకత్వాన్ని ఎక్కడకక్కడ అరెస్టు చేయడం యూనివర్సిటీలోని భూమిని వేలం నిరసిస్తూ రేపు సిపిఎం పార్టీ పిలుపుమేరకు అన్ని మండల కేంద్రాల్లో నిరసనకార్యక్రమం ఉంటుంది కావున రేపు తుంగతుర్తి మండల కేంద్రంలో జరిగే నిరసన కార్యక్రమానికి సిపిఎం పార్టీ కార్యకర్తలు మేధావులు ఇతర నాయకులు హాజరై ప్రభుత్వ భూమిని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు

## ఘనంగా హనుమా చాలీసా పారాయణములు

*మేళ్లచెరువు ఏప్రిల్ 1 ప్రభాతవార్త*

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా హనుమా చాలీసా పారాయణములు, సింధూరంతో, అనేక రకాల పూలమాలలతో అలంకరణ, సహస్రనామ అర్చనలు, పారాయణములు, అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ శెట్టి రాజకుమార్,సుదర్శనం మోహన కృష్ణమాచార్యులు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఇక సన్న బువ్వ సంబరాల్లో లబ్ధిదారులు

## రేషన్ షాప్ ల్లోకి చేరిన సన్న బియ్యం జిల్లాలో మంత్రి చేతుల మీదుగా బియ్యం పంపిణీ

*భువనగిరి ,ఏప్రిల్ 1(ప్రభాతవార్త :*

సన్న బియ్యం జిల్లా పరిధిలోని అన్ని రేషన్ షాపులకు వచ్చేశాయి. ఎంఎల్ఎస్‌పాయింట్ల నుంచి రేషన్ షాపులకు చేరుకున్నాయి. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లాలో రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా ఈ పథకాన్ని ప్రారంభించారు . కాంగ్రెస్ పార్టీ ఎన్నికహామీలో భాగంగా ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీచేస్తామని సీఎం రేవంత్రెడ్డిప్రకటించిన విషయం విదితమే. యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించారు. అలాగే భువనగిరి నియోజకవర్గంలోని బొమ్మలరామారం మండల కేంద్రంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తుంగతుర్తి నియోజకవర్గం లోని మోత్కూరు మండలం దత్తప్పగూడెం, అడ్డ గూడూరు మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 515 రేషన్ షాప్ ల పరిధిలో 2,16,94 రేషన్ కార్డు లబ్ధిదారుల్లోని ఆరు లక్షల 76వేల18 8 మందికి ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్నబియాన్ని పంపిణీ చేసేందుకు జిల్లా అధికారులు అందుకు సంబంధించిన బియ్యం కోటాను సంబంధిత రేషన్ షాపులకు ఎగుమతి



చేశారు. .అక్రమాలకు చెక్ పెట్టి సామంతులు తిని సన్నబియ్యాన్ని సామాన్య పేద ప్రజలకు అందించేందుకు ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడంతో గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజానికం ముఖాల్లో ఆనందం వెల్లు విరుస్తుంది .,బయటి మార్కెట్లో సన్న బియ్యం ధరలుఆకాశానంటుతున్నాయి.సామాన్యులు కొనలేని పరిస్థితి. ఇది వరకు రేషన్ షాప్ లో ఇచ్చిన దొడ్డు బియ్యాన్ని సుమారు80శాతం మంది లబ్ధిదారులు అమ్మి సన్న బియ్యంకొనుక్కునేవారు. మంగళవారం నుంచి జిల్లాలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించడంతో రేపటి నుంచి ప్రతి పేద వాడి ఇంట్లో సన్న బువ్వ తినే వాతావరణం నెలకొంది. దీంతో జిల్లా పరిధిలోని గ్రామాల్లో నిరుపేదలు అంబరానంటిన సంబరాల్లో రేషన్ బియ్యాన్ని పొందుతున్నారు.

# ఖాళీ అయిన రేషన్ డీలర్లను తక్షణమే భర్తీ చేయాలి

## అధికారులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశం

*భువనగిరి ఏప్రిల్ 1 ప్రభాత వార్త:*

ఖాళీ అయిన రేషన్ డీలర్ల స్థానంలో కొత్త వ్యక్తులను నియమించాలని రోడ్డు భవనాల శాఖ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదికాలను ఆదేశించారు .మంగళవారం ఆయన యాదాద్రి భువ నగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడ ుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో ఖాళీ



అయిన రేషన్ డీలర్ల స్థానంలో గ్రామాలో చదువుకున్న నిరుద్యోగులతో తక్షణమే పారదర్శకంగా ఖాళీలనుభర్తీ చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు .వాస్తవంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 515 రేషన్ షాపులు ఉండాల్సి ందిగా ప్రస్తుతం 94 రేషన్ డీలర్లు ఖాళీగా ఉండటంతో ఇంచార్జి రేషన్ డీలర్లతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, స్థానిక ప్రజాప్రతినిదులు మంత్రి దృష్టి తీసుకుపోగా తక్షణమే స్పందిస్తూ త్వరలోనే ఖాళీ అయిన రేషన్ డీలర్లను భర్తీ చేయాలని ఆదేశించారు.

# పట్టించుకునే నాధులు లేరు

## వార్తకథనంపై స్పందించిన జిల్లా కలెక్టర్ త్రిపాఠి

*మునుగోడు ఏప్రిల్ 01 ప్రభాతవార్త*

పట్టించుకునే నాధులు లేరు.. పట్టా రద్దుచేయ్ మహాప్రభు అనే కథనం మంగళవారం ప్రభాత వార్త పత్రికలో పచురితమైన కథనానికి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పందించారు. ఈ విషయమై చండూరు ఆర్డీవో శ్రీదేవి ని వివరాలు కోరగా మద్ది సాయిలు ట్రిబ్యునల్ తల్లిదండ్రుల వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టం 2007 కింద ఫిర్యాదు చేసుకున్నాడని తెలి పార ు.అయితే నాలుగు రోజుల క్రితమే ఈ కేసును విచారణ



పట్టించుకునే నాధులు లేరు

పట్టా రద్దుచేయ్ మహాప్రభు..

నిర్వహించామని మద్ది సాయిలు మొదటి భార్య చనిపోయిన తర్వాత రెండవ భార్యను పెళ్లి చేసుకున్నాడని ఇరువురి భార్యల కుటుంబ సభ్యులు కలిసి నల్లగొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఓఎస్ నెంబర్ 76 కేసు నమోదు అయి పెండింగ్ లో ఉందని తెలిపారు. ఈ కేసు సీనియర్ సిటిజన్ మేనేజ్మెంట్ చట్టం కిందికి రాదని అయినప్పటికీ వార్త పత్రిక ద్వారా తెలియజేసినందున మానవీయ దృక్పథంతో వారికి న్యాయపరమైన సహాయం చేసేందుకు మేము సిద్ధంగా ఉన్నామని చండూర్ ఆర్డీఓ తన నివేదికలో పేర్కొన్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

# పేద ప్రజలకు సన్నబియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## డిసిసిబి చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

*చౌటుప్పల్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త*

పేద ప్రజలకు రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం అందించి కడుపునిండా అన్నం పెట్టాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుందని డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ఆయన చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లక్కారం వద్ద ఆయన పేదలకు సన్న రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చౌటుప్పల్ ఆర్డిఓ వెల్మ శేఖర్‌రెడ్డితో కలిసి పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద ప్రజలకు సన్నబియ్యం అందించి కడుపు నిండా తిండి పెట్టాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానంలో భాగంగా ఏడు ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ప్రతి పేద కుటుంబం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్డిఓ వెల్మ శేఖర్‌రెడ్డి మాట్లాతడుతూ చౌటుప్పల్ మండలంలో 19171 తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని, ఇందులో 1276 అంత్యోదయ కార్డులకు గాను 44660 క్వింటాళ్ల బియ్యం, 17895 కార్డులకు గాను 362856 క్వింటాళ్ల సన్నబియ్యం అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హరిక్రిష్ణ, డిటిసిఎస్ బాలమణి, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజవకర్గ ఎన్నికల ఇంచార్జీ పబ్బు



రాజుగౌడ్, బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహాగౌడ్, మాజీ సర్పంచు పాశం సంజయ్‌బాబు, మాజీ కౌన్సిలర్లు కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, కొయ్యడ సైదులుగౌడ్, ఎండి.బాబా షరీఫ్, బొడిగె బాలక్రిష్ణగౌడ్, కొరగోని లింగస్వామి, నాయకులు ఉప్పు భద్రయ్య, చెన్నగోని అంజయ్యగౌడ్, సీతారామచంద్ర స్వామి ఆలయ చైర్మన్ బొబ్బిళ్ల మురళి, బొంగు జంగయ్యగౌడ్, సందగళ్ల సతీష్, ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, బక్క శ్రీనాథ్, బేడ బుడిగ జంగాల నియోజకవర్గ అధ్యక్షులు పస్తం గంగరాములు, కుక్కల నర్సింహా, కొలను శ్రీనివాస్‌రెడ్డి, వర్కాల రవి, బద్దం పాండురెడ్డి, బద్దం కొండల్‌రెడ్డి, గోపనబోయిన మహేష్, పాశం శ్రీనివాస్, మాదగోని శేఖర్, దోర్నాల శ్రీనివాస్, మండలానికి చెందిన రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# తుంగతుర్తి నియోజకవర్గంలోని సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మందుల సామెల్

*తుంగతుర్తి.ఏప్రిల్ 1. ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాల కోసం ఇప్పటికే అనేక పథకాలు ప్రవేశపెట్టారని అందులో భాగంగా ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టారని తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. మంగళవారం తుంగతుర్తి నియోజకవర్గంలోని వెలుగుపల్లి గ్రామంలోని రేషన్ షాప్ లో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో రాష్ట్రాన్ని పరిపాలించిన వారు ఎవరు సాహసించి ప్రవేశపెట్టని అనేక సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని అన్నారు. స్త్రీలకు ఉచిత బస్సు సౌకర్యం. 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు రైతు భరోసా ,రైతు రుణమాఫీ, పథకాలను విజయవంతంగా చేపట్టారని అన్నారు .అదేవిధంగా తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి గతంలో దొడ్డు బియ్యం సరఫరా చేసిన చాలామంది ప్రజలు వాటిని అంతగా ఉపయోగించడం లేదని తెలుసుకున్న ముఖ్యమంత్రి నేరుగా వారికి అందరితో సమానంగా ఉండడానికి నాణ్యమైన సన్నబియ్యాన్ని పంపిణీ చేసేందుకు సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారని అన్నారు .అందులో భాగంగా తుంగతుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించామని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం కోట్లాది రూపాయల అభివృద్ధి నిధులతో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. విద్యా వైద్య రవాణా రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించామని అన్నారు. విద్యుత్ విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. రానున్న కాలంలో అందరికీ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని అన్నారు .నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని అన్నారు .ఇప్పటికే వేలాది ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని అన్నారు .ఇందిరమ్మ ఇల్లు త్వరలోనే అన్ని గ్రామాల్లో ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే తెలిపారు. సన్న బియ్యం పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు .ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దయానంద్ ఎంపీడీవో శేష్ కుమార్ ఆ రైలు రవీందర్ రెడ్డి.శ్రీనివాస్. రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు సూర్యాపేట డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్. గుడిపాటి నరసయ్య. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన తీగల గిరిధర్ రెడ్డి. వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ తోపాటు ఆయా మండలాల మండల పార్టీ అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు అధికారులు ప్రజానీకం పాల్గొన్నారు.

